Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

సంపుటి : 4

సంచిక : 58

మంగళవారం

ఆగస్టు,8,2023

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

పేజీలు - 8 వెల- రూ 5 : 00

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## గద్దర్ అంతిమయాత్రలో విషాదం.. సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ మృతి

హైదరాబాద్ : ప్రజా గాయకుడు గద్దర్ అంతిమయాత్రలో విషాదం నెలకొంది. సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతి చెందారు. గద్దర్ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు జహీరుద్దీన్ అల్వాల్ వెళ్లారు. ఛాతి నొప్పితో అలీఖాన్ కింద పడిపోయారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు.. జహీరుద్దీన్‌ను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. ఎల్‌బీ స్టేడియం నుంచి అల్వాల్ వరకు నిర్వహించిన గద్దర్ అంతిమయాత్రలో జహీరుద్దీన్ పాల్గొన్నారు.



## ఘోర బస్సు ప్రమాదం.. 24 మంది మృతి

డిల్లీ: ఉత్తర ఆఫ్రికా దేశమైన మొరాకోలో ఘోర బస్సు ప్రమాదం చోటు చేసుకుంది. సెంట్రల్ మొరాకోలోని అజిలాల్ ప్రావిన్స్‌లో ప్రయాణికు లతో వెళ్తున్న బస్సు ప్రమాదానికి గురైంది. ఈ ఘటనలో సుమారు 24 మంది ప్రాణాలు కోల్పో యినట్లు స్థానిక వార్తా సంస్థ తెలిపింది. డెమ్నేట్ లోని వీక్లీ మార్కెట్ కు వెళ్తోన్న మినీ బస్సు రోడ్డు మలుపు వద్ద అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో 24 మంది ప్రయాణికులు అక్కడి కక్కడే ప్రాణాలు కోల్పోయారు. ప్రమాదం గురించి సమాచారం అందగానే రాయల్ జెండర్ మెరీ, సివిల్ ప్రొటెక్షన్ అధికారులు ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు ప్రారంభించారు. ఘటనకు గల కారణాలను తెలుసుకునేందుకు దర్యాప్తు ప్రారంభించినట్లు అధధికారులు తెలిపారు. కాగా, గతేడాది ఆగస్టులో కాసాబ్లాంకాకు తూర్పున జరిగిన బస్సు ప్రమాదంలో 23 మంది మరణించారు.





# జనసంద్రమైన ఎల్బీ స్టేడియం



## గద్దర్‌కు ప్రముఖుల నివాళి

హైదరాబాద్, : ప్రజాగాయకుడు గద్దర భౌతిక కాయాన్ని చివరిసారిగా చూసేందుకు భారీగా సినీ, రాజకీయ ప్రముఖులు, అభిమానులు తరలివచ్చారు. ప్రజలు, అభిమానుల కోసం ప్రజాయుద్ధనౌక పార్థివ దేహాన్ని హైదరాబాద్‌లోని ఎల్బీస్టేడియంలో ఉంచారు. ఆయన్ని కడసారి చూసేందుకు వచ్చిన వారితో ఆ పరిసర ప్రాంతం కిక్కిరిసిపోయింది. ఎల్బీస్టేడియంలో ఉన్న గద్దర్ భౌతిక కాయానికి కేంద్ర మంత్రి, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి నివాళి అర్పించారు. ఆయన పాటలు, మాటలను గుర్తు చేసుకున్నారు.



## గద్దర్ మృతికి మావోయిస్ట్ పార్టీ సంతాపం

### తమకు తీవ్ర అవేదన మిగిల్చిందంటూ ప్రకటన

హైదరాబాద్: ప్రజా యుద్దనౌక గద్దర్ మృతి తీవ్రంగా కలిచివేసిందని మావోయిస్ట పార్టీ ప్రకటించింది. అనారోగ్యంతో గద్దర్ నిన్న మధ్యాహ్నం మరణించారు. దీనిపై సోమవారంనాడు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో ఓ ప్రకటన మీడియాకు విడుదల చేసింది.. ఆయన మృతికి సంతాపం ప్రకటించింది.. ఆ ప్రకటనలో గద్దర్ నాలుగేళ్ల పాటు అజ్ఞాతంలో ఉన్నారని, అయన అవసరాన్ని గుర్తించి ఆయనను బయటకు పార్టీకి నుంచి పంపామని వెల్లడించింది. గద్దర్ చేత జననాట్యమండలిని ఏర్పాటు చేయించి ప్రజలను చైతన్యపరిచినట్టుగా మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇతర పార్టీలతో కలిసినందుకు గద్దర్ షోకాజ్ నోటీసు ఇచ్చినట్టుగా మావోయిస్టు పార్టీ వివరించింది.



## కొత్తగూడెం ఎమ్మెల్యే వనమాకు ఊరట

### హైకోర్టు అనర్హత తీర్పుపై సుప్రీం స్టే

### ప్రతివాదులకు నోటీసులు పంపించిన కోర్టు

### కేసు నాలుగువారాలకు వాయిదా

న్యూఢిల్లీ, : కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరావుకు సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎమ్మెల్యే అనర్హతపై హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ధర్మాసనం స్టే ఇచ్చింది... ప్రతివాదులకు నోటీ సులు జారీచేస్తూ.. తదుపరి విచారణ నాలుగు వారాలకు వాయిదా వేసింది. సుప్రీంకోర్టులో వనమా వెంకటేశ్వర రావు కేసు విచారణను జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ దీపాంకర్ దత్తా ధర్మాసనం చేపట్టింది. తెలంగాణ హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ ఆయన సుప్రీంను ఆశ్రయించారు. సోమవారం న్యాయస్థానం విచారణ జరిపింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో కొత్తగూడెం అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా వనమా వెంకటేశ్వర రావు పోటీ చేశారు. బీఆర్ ఎస్ అభ్యర్థి జలగం వెంకటరావుపై 4వేలకు పైగా ఓట్ల తేడాతో గెలుపొందారు. అయితే ఎన్ని కల అఫిడవిట్‌లో వనమా తన ఆస్తులు, కేసుల వివరాలను పొందుపర్చలేదని, తప్పడు సమాచా రం ఇచ్చినందుకు అనర్హుడిగా ప్రకటించాలని కోరుతూ ప్రత్యర్థి జలగం వెంకటరావు హైకోర్టు ను ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం జులై 25న వనమాను అనర్హుడిగా ప్రకటిస్తూ తెలంగాణ హైకోర్టు తీర్పు ఇచ్చింది.




# ట్రాఫిక్ జామ్

## పేరుకు పోయిన ఉపగ్ర వ్యర్థాలు

### ఇస్రో అద్యయనంలో వెల్లడి

శ్రీహరికోట, : సువిశాలాకాశంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. అంతరిక్షంలో ఉపగ్రహాలకు చెందిన వ్యర్థాలుఎక్కువయ్యాయి. ఇస్రో దీనిపై ఇటీవల ఓ స్టడీ చేసింది. స్పేస్‌లో దాదాపు 27వేల వస్తువులు ఉన్నట్లు గ్రహించింది. దీంట్లో 80 శాతం వరకు ఉపగ్రహ శిథిలాలే ఉంటాయని ఇస్రో పేర్కొన్నది. 10 సెంటీమీటర్ల కన్నా తక్కువ సైజ్‌లో ఉన్న వస్తువులు దాదాపు లక్షల సంఖ్యలో ఉంటాయని ఇస్రో చీఫ్ సోమనాథ్ తెలిపారు. యాంటీ శాటిలైట్ పరీక్షల ద్వారా ఏర్పడిన అంతరిక్ష వ్యర్థాలు కూడా ఎక్కువగా ఉన్నట్లు ఇస్రో అంచనా వేసింది. చైనా, అమెరికా, ఇండియా, రష్యాకు చెందిన పరీక్షల వల్ల ఆ వ్యర్థాలు ఏర్పడినట్లు తెలుస్తోంది.



### రాహుల్ గాంధీ ఎంపీ సభ్యత్వంపై

# నిషేధం ఎత్తివేత..

### 4 నెలల తర్వాత పార్లమెంటుకు వచ్చిన రాహుల్ గాంధీ

### మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళి అర్పించిన కాంగ్రెస్ అగ్రనేత


న్యూఢిల్లీ, : కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీపై విధించిన అనర్హత వేటును ఎత్తివేస్తున్నట్లు సోమవారం లోక్‌సభ ప్రకటించింది. మోడీ ఇంటి పేరు కేసులో రాహుల్‌కు విధించిన రెండేళ్ల జైలు శిక్ష సుప్రీంకోర్టు స్టే ఇచ్చిన సంగతి తెలిసిందే. సుప్రీంకోర్టు ఉత్తర్వుల కాపీని లోక్‌సభ సెక్రటేరియట్‌కు అధికారికంగా అందజేసినట్లు లోక్‌సభలో కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి తెలిపారు. మోడీ ప్రభుత్వంపై ఆగస్టు 8న నిర్వహించనున్న అవిశ్వాస తీర్మానంపై చర్చలో పాల్గొనేందుకు రాహుల్‌గాంధీని అనుమతిం చాలని అన్నారు. తాజా నిర్ణయంతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కొనసాగనున్నారు. ఎంపీగా ఆయన పార్లమెంట్ సభ్యత్వాన్ని లోక్‌సభ సెక్రటేరియేట్ పునరుద్ధరించింది. ఈ మేరకు సోమవారం ఉదయం నోటిఫికేషన్ విడుదల చేసింది. కాగా.. 'మోదీ ఇంటిపేరు'..

### చేనేతలకు రూ. 200 కోట్ల రుణాలు.. నేతన్నల కోసం చేనేత హెల్త్ కార్డు.. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్


### నేతన్నల కోసం చేనేత మిత్ర..

# ఈ నెల నుంచే ప్రతి మగ్గానికి రూ. 3 వేలు

హైదరాబాద్ : రాష్ట్రంలోని నేతన్నల కోసం చేనేత మిత్ర అనే పథకాన్ని ఈ నెల నుంచే అమలు చేస్తున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. చేనేతమిత్ర పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు రూ. 3 వేలు ఇస్తామన్నారు. మన్నెగూడలో నిర్వహించిన జాతీయ చేనేత దినోత్సవంలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చేనేత మీద 5 శాతం జీఎస్టీ వేసిన మొట్టమొదటి ప్రధాని మోదీ అని కేటీఆర్ మండిపడ్డారు. చేనేత వద్దు.. అన్ని రద్దు అనేలా కేంద్రం తీరు ఉందని ధ్వజమెత్తారు. కేంద్రం చేనేతకారులపై మరిన్ని భారాలు వేస్తుందన్నారు.




## ప్రజానాడి






### ఆ నేతలపై..

# కాంగ్రెస్ అధిష్టానం ఫోకస్

హైదరాబాద్, : కాంగ్రెస్ కీలక నేతలు పార్టీ మారుతున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఎవరు పార్టీ మారిన ఇబ్బందేం లేదనే ఆలోచనలో కాంగ్రెస్ ఉంది. పార్టీ వీడిన, వీడుతున్న నేతల స్థానంలో కొత్త వారిని తీసుకునేందుకు టీపీసీసీ కసరత్తు మొదలుపెట్టింది. ఎన్నికలకు తక్కువ సమయం ఉండడంతో పార్టీ వీడనున్నట్లు అనుమానం ఉన్న నేతల నియోజకవర్గాలపై కాంగ్రెస్ అధిష్ఠానం ఫోకస్ పెంచింది.

# మహిళను వేధించిన కేసులో నిందితుని రిమాండ్

జమ్మికుంట ఆగస్ట్ 07 (ప్రజామంటలు)



ఆబాద్ హైదరాబాద్ పత్రిక రిపోర్టర్ గా పనిచేస్తున్న జమ్మికుంటకు చెందిన ఓరుగంటి శ్రీనివాసరావు వయస్సు( 53) సంవత్సరాలు అనునతడు, జమ్మికుంటకు చెందిన ఒక మహిళను గత నెల రోజుల నుండి వెంబడిస్తూ లైంగిక వేధింపులకు గురి చేసన్తా అదే క్రమంలో ఆదివారం సాయంత్రం 6:45 గంటలకు అట్టి మహిళా నిత్యవసర వస్తువుల కోసం జమ్మికుంట బస్టాండ్ వద్ద గల మహేష్ కిరాణా షాప్ కు వెళ్లగా ఓరుగంటి శ్రీనివాసరావు ఆమెను వెంబడించి షాపు దగ్గరకు వెళ్లి ఆమె యొక్క శరీర ఆకారాన్ని వర్ణిస్తూ వేధిస్తూ ఉండగా ఆమె ఇదేమిటని ప్రశ్నించినందుకు ఒక మహిళ అని చూడకుండా ఆమెపై చేయి వేసుకొని తిట్టి మందిలో అవమానపరిచినాడు ఈ విషయం ఎవరికైనా చెబితే చంపుతానని బెదిరించినాడు. ఆమె ఫిర్యాదు మేరకు జమ్మికుంట సిఐ కేసు నమోదు చేసి అతనిని అదుపులోకి తీసుకొని రిమాండుకు తరలించినారు. గతంలో ఓరుగంటి శ్రీనివాస్ రావు పైన రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరిగింది.

# తొలిమెట్టు కార్యక్రమంపై మండల స్థాయి శిక్షణ



కోరుట్ల టౌన్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

కోరుట్ల మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల తొలిమెట్టు ఇంగ్లీష్ సబ్జెక్ట్ మాడ్యూల్స్, అభ్యసన దీపికల పై ప్రొజెక్టర్ ద్వారా మండల స్థాయి శిక్షణ కార్యక్రమం రశ్మీధర్ తేజ బి.యిడి కాలేజ్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ.... తొలిమెట్టు శిక్షణ కార్యక్రమంను ప్రతి పాఠశాలలో అమలు చేసి ప్రతి విద్యార్థి చదవడం, వ్రాయడం, ఛతిర్విధ పరిక్రియలపై పట్టు సాధించాలని, పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమ అమలు తీరుపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. పాఠశాల ఉపాధ్యాయులకు పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి నల్ల శంకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు యం. భూమయ్య, రిసోర్స్ పర్సన్స్ సోమా గంగాధర్, సిరిపురం శ్రీనివాస్, గంగుల రణధీర్ సీ.సీ. ఓ. రాజేశ్వర్ లు పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సాంస్కృతిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ గా బొమ్మిడి నరేష్

జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)



బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు నీలం వెంకటేష్ సూచన మేరకు రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ జగిత్యాల పట్టణానికి చెందిన అంతర్జాతీయ నృత్య కళాకారుడు బొమ్మిడి నరేష్ కుమార్ ను బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సాంస్కృతిక ఆర్గనైజింగ్ సెక్రటరీగా నియమించడం జరిగింది. ఈ నియామకం సోమవారం నుండి అమలులోకి వస్తుందని రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ తెలిపారు. తనపై పూర్తి నమ్మకంతో తనను రాష్ట్ర సాంస్కృతిక కార్యనిర్వాహక కార్యదర్శి నియమించిన రాష్ట్ర కార్యదర్శి మునిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చింతల గంగాధర్, సహ కార్యనిర్వాహక కార్యదర్శి అలిశెట్టి ఈశ్వరయ్య, కొక్కు గంగాధర్, రాంచందర్ లకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

# మున్సిపల్ చైర్ పర్సన్ అభ్యర్థిని బిసి మహిళకు నియమించాలి



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

జగిత్యాల మున్సిపల్ చైర్పర్సన్ గా గతంలో రాజీనామా చేసిన అభ్యర్థికి బదులుగా ఓసి కి చెందిన పురుషున్ని నియమించడం సరికాదని రిజర్వేషన్ విలువలను కాపాడాలని కోరుతూ సోమవారం ప్రజావాణిలో మున్సిపల్ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు అనుమల్ల కృష్ణహరి వినతిపత్రం అందజేశారు. పాత బిల్లుల పేరిట ఇప్పుడు కొత్తగా ఎజెండాకు తీసుకువచ్చి బిల్లులు తీసుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. వినతి పత్రం అందజేసిన వారిలో 24 వ వార్డు కౌన్సిలర్ గుర్రం రాము, 22వ వార్డు కౌన్సిలర్ పులి రమా, నాయకులు పులి శ్రీధర్ ఉన్నారు.

# వృత్తి డాక్టర్, ప్రవృత్తి సామాజిక సేవప్రజాసేవలో వైద్యురాలు

## మృణాళిక తల్లి బాటలో తనయురాలు



సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)



మెడికల్ ట్రీట్మెంట్ అనేది కమర్షియల్ బిజినెస్ గా మారిన రోజులివి. వేలు, లక్షలు లేనిదే ప్రైవేట్ ఆసుపత్రుల్లో అడుగుపెట్టలేని నేటి వాస్తవ పరిస్థితులను మనం చూస్తున్నాం. కాని సికింద్రాబాద్ వారాసిగూడ లోని శ్రీసాయి అమ్ములు హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ ఎం. మృణాళిక గత కొంత కాలంగా ఉచిత వైద్య సేవలతో పాటు అనేక సేవా కార్యక్రమాలను నిర్విరామంగా నిర్వహిస్తూ, అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే నిరుపేద, మధ్య తరగతి పేషంట్లకు బాసటగా నిలుస్తున్నారు. ప్రతి మనిషికి సరిపోయేంత సంపాదన ఉన్న తర్వాత మిగితా డబ్బులను ప్రజా సేవకు వినియోగించాలన్నది తన అభిప్రాయమని, తమ అవసరాన్ని మించి సంపాదించుకొని, తమ వద్దే ఉంచుకోవడంలో అర్థమే లేదని డా.మృణాళిక అభిప్రాయపడ్డారు. ఆమె సోమవారం మీడియాతో మాట్లాడుతూ..తన తల్లి డాక్టర్ విజయ గౌరి గత 30 ఏండ్ల నుంచి షిర్డిసాయి పుట్టిన రోజును పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు ప్రతి ఏడాది అన్నదానం నిర్వహించేవారని తెలిపారు. తన తల్లి నుంచి స్ఫూర్తి పొందిన డాక్టర్ మృణాళిక తన భర్త ప్రోత్సాహంతో గత 5 నెలలుగా వారాసిగూడలోని తన ఆసుపత్రి వద్ద ప్రతి శుక్ర, శనివారాల్లో వెయ్యి మందికి అన్నదానం నిర్వహిస్తున్నారు. అన్నదానం ప్రారంభ రోజుల్లో తానే స్వయంగా వంట చేసి అన్నదానం నిర్వహించేవారు. నిరుపేద కుటుంబాలకు చెందిన 10 మంది విద్యార్థులను అడాప్ట్ చేసుకొన్న డాక్టర్ మృణాళిక వారి స్కూల్ ఫీజులను ప్రతి ఏడాది ఒక్కొక్కరికి రూ 30వేల చొప్పున అందచేస్తున్నారు.

**తన ఆసుపత్రిలో పేదలకు ఫ్రీ ట్రీట్మెంట్ :**

డా. మృణాళిక తన శ్రీసాయి అమ్ములు హాస్పిటల్ లో ఎండీ. ఫిజీషియన్, ఎంఎస్ అంకాలజీ ( క్యాన్సర్%--% లండన్ ), గైనకాలజీ, డయాబెటాలజీ స్పెషలిస్టుగా సేవలు అందిస్తున్నారు. తమ ఆసుపత్రికి వచ్చే నిరుపేదలకు కన్సల్టెన్సీ ఫీజు తీసుకోకుండా, మందులను కూడ ఉచితంగా అందచేస్తున్నారు. పలు మార్లు ఆపరేషన్లను కూడ ఉచితంగా చేసినట్లు డాక్టర్ మృణాళిక చెప్పారు. శ్రీసాయి అమ్ములు ఆసుపత్రిలో గత 30 ఏండ్లుగా సేవలందిస్తున్న మాతృమూర్తి డాక్టర్ విజయ గౌరి రావు ఇప్పటివరకు 11 వేల ప్రసవాలను చేసి, సికింద్రాబాద్ లష్కర్ లో రికార్డు సాధించారు. స్థానిక ప్రజలకు చక్కటి వైద్యాన్ని అందచేస్తూ, వారితో మమేకం అయ్యారు. ఎలాంటి వ్యాధి అయినా, ప్రసూతి అయిన ఆసుపత్రికి చక్కటి పేరు ఉండటంతో నిత్యం పేషంట్లతో ఆసుపత్రి రద్దీగా ఉంటోంది. 65 ఏండ్ల వయస్సుపై బడిన వారికి, 10 ఏండ్ల వయస్సు లోపున్న పేషంట్లకు కన్సల్టెన్సీ ఫీజు తీసుకోకపోవడం విశేషం. ప్రతి ఒక్కరు తన స్వప్రయోజనాలకే పెద్ద పీట వేసే ఈ రోజుల్లో పేదల జీవితాలను బాగు చేయాలనే తపనతో నిస్వార్థంగా అనేక కార్యక్రమాలను చేపడుతున్న డా. మృణాళిక ను పలువురు అభినందిస్తున్నారు.

**నర్సింగ్ కాలేజీ ఏర్పాటు, ఉచిత కోర్సు తన డ్రీమ్ డాక్టర్ ఎం. మృణాళిక**

భవిష్యత్ లో ఓ నర్సింగ్ కాలేజీ ఏర్పాటు చేసి, అందులో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా అడ్మిషన్ తో పాటు హాస్టల్ సౌకర్యాన్ని కల్పించడం నా డ్రీమ్. పేద, మధ్యతరగతి కి చెందిన చాలా మంది విద్యార్థులు టెన్త్, ఇంటర్ అయిపోగానే ఇంకా ఉన్నత చదువులకు వెళ్లకుండా, అక్కడే ఆగిపోయి, ఖాళీగా ఉంటున్నారు. ఇలాంటి వారికి నర్సింగ్ కోర్సు ఎంతో ఉపయోగపడుతుంది, ఒక నర్సుగా జీవితంలో స్థిరపడతారు. అలాగే ప్రస్తుతం వారంలో రెండు రోజులు నడుస్తున్న అన్నదానం , త్వరలో ప్రతిరోజు నిర్వహించడానికి ఆలోచన చేస్తున్నాం.

# గద్దర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన జడ్పీటీసీ



జమ్మికుంట ఆగస్ట్ 07(ప్రజామంటలు)

జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారామ్ ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక, ప్రజా గాయకుడు, గద్దర్ చిత్రపటానికి పూలమాలలతో జమ్మికుంట జడ్పిటిసి డాక్టర్. శ్రీరామ్ శ్యామ్ నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జెడ్పిటిసి శ్రీరామ్ శ్యామ్ మాట్లాడుతూ.... ప్రజా గాయకుడు అణగారిన వర్గాల విప్లవ గొంతుక, గద్దర్ మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరనిలోటని వారు గుర్తు చేశారు. తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ గొంతుక ఒక విప్లవ శంఖాన్ని పూరించి రాష్ట్ర సాధన కోసం కవులు కళాకారులు ఏకం చేసిన గొప్ప గాయకుడని వారు గుర్తు చేశారు. గద్దర్ విద్యార్థి దశ లోనే సమాజంలో జరుగుతున్న అన్యాయాలను గ్రహించి ప్రజా పోరాటాలతోనే సమ సమాజం ఏర్పడుతుందని భావించిన గొప్ప విప్లవవాది అనిగుర్తు చేశారు. గద్దర్ వరంగల్ జనం నాట్యమండలి ఆధ్వర్యంలో ఆనాడు 10 లక్షల మందితో భారీ బహిరంగ సభతో ఏర్పాటు చేసిన తెలంగాణలో జరుగుతున్న పూటకు ఎన్కౌంటర్లను ఏరిపారేసి ఆనాటి సమైక్యవాదుల రాజకీయ నాయకులకు నిత్యం కొరకు కోయగా మారిన పోరాట యోదుడని వారు కొనియాడారు. గద్దర్ జీవితం అతని పోరాట%శీ% ఈ తరం యువతకు స్ఫూర్తిదాయకమని వారు ఆశాభావ%శీ% వ్యక్తం చేశారు. గద్దర్ భౌతికంగా లేకపోయినప్పటికీ తన ఆటపాటలతో ప్రజలలో హృదయాలలో గూడు కట్టుకొని ఉన్న ఒక గొప్ప కళాకారుడుగా, పోరాట యోధుడిగా మిగిలిపోతారని వారు గుర్తు చేశారు. ఆనాటి తెలంగాణ మలిదశ ఉద్యమంలో గద్దర్ కు నాకు అనేక సందర్భాలలో ఒకే వేదిక పాలుపంచుకున్నామని జెడ్పిటిసి గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సైదాబాద్ సర్పంచ్ పుప్పాల శైలజ రాజారాం, అరవింద్, క్రాంతి మధు, నరేష్, రవి రాములు ప్రశాంత్, శ్రీకాంత్, సాయి కుమార్ మనోహర్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా యుద్ధనౌక గద్దర్ కు కన్నీటి వీడ్కోలు

## - నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు)




జమ్మికుంట ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

హైదరాబాద్ లోని యల్ బి స్టేడియంలో ప్రజా యుద్ధ నౌక భౌతికాయాన్ని తెలంగాణ ప్రభుత్వ లాంచనాలతో గన్ పార్క్ మీదిగా ట్యాంక్ బండ్ వరకు వేలాది మంది ప్రజా ప్రతినిధులు, మేధావులు, పౌర సంఘ నాయకులు, ప్రజాసంఘాల నాయకులు, కవులు, కళాకారులు, గాయకుల ఆట, పాటల మధ్యలో దారులర్ గుండా గద్దర్ అంతిమయాత్రని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నంది అవార్డు గ్రహీత అంబాల ప్రభాకర్ (ప్రభు) మాట్లాడుతూ.... ప్రజా యుద్ధనౌక గద్దర్ పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేస్తూ ఐదు దశాబ్దాలుగా తన జీవితాన్ని సమాజానికీ అంకితం చేశారనీ. ప్రభుత్వం నిర్బంధం విధించిన సమయంలో తనపై పోలీసులు కాల్పులు జరపగా తన శరీరంలో ఆరు బుల్లెట్లు దిగగా, ఐదు బుల్లెట్లను ఆపరేషన్ చేసి తీసి, ఆ ఆరవ బుల్లెట్ తీస్తే తన ప్రాణానికి ముప్పు అని డాక్టర్లు తెలుపగా ఆ బుల్లెట్ ను తన శరీరంలో ఒక భాగంగా నేటి వరకు ఉండిపోయింది. మలిదశ తెలంగాణ ఉద్యమంలో తన ఆటపాట, మాట ద్వారా తెలంగాణ ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరుస్తూ సమైక్యాంధ్ర పెత్తందారుల నుండి తెలంగాణ జరిగే నష్టాన్ని వివరిస్తూ నిరంతరాయంగా పోరాటం చేస్తూ స్వరాష్ట్రం సాధించేవరకు కూడా అలుపెరగని పోరాటం చేశారనీ అన్నారు. గద్దరన్న స్ఫూర్తితో ఎందరో కవులు, కళాకారులు, మేధావులు, తయారయ్యారని పీడిత ప్రజలు హక్కుల కోసం పోరాడారని తెలిపారు. గద్దర్ అన్న భౌతికంగా కోల్పోయాము కానీ అందరు గుండెల్లో చిరు స్థాయిగా నిలిచిపోయాడని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో ప్రాంతానికి చెందిన దళిత నాయకులు పాత సత్యం, మేడి మహేందర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత కార్మికులను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో చేనేత కార్మికులను శాలువాలతో సన్మానించారు. 1905 ఆగస్టు 7న గాంధీజీ విదేశీ వస్త్రాల బహిష్కరణ చేపట్టిన రోజు, అదేవిధంగా 2008లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ రాపోలు ఆనంద భాస్కర్ చేనేత కార్మికుల జీవితాలపై అధ్యయనం చేసి, 2008 ఆగస్టు7న రవీంద్ర భారతిలో చేనేత దినోత్సవం వేడుకలు నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా అప్పటి ముఖ్యమంత్రి వైఎస్సార్ పాల్గొన్నారు., యూపీఏ పాలనలోని కేంద్ర ప్రభుత్వం రాపోలు భాస్కర్ను రాజ్యసభకు ఎంపిక చేసింది. అప్పుడు ఢిల్లీలో కూడా 2012లో జాతీయ చేనేత దినోత్సవ ఉత్సవాలను నిర్వహించారు. అధికారికంగా నిర్వహించాల్సిన జాతీయ చేనేత దినోత్సవాన్ని అధికారులు విస్మరించారనీ అన్నారు. ఈ కార్యక్రమంలో గిరి నాగభూషణం, బండ శంకర్, తాటిపర్తి విజయలక్ష్మీదేవేందర్రెడ్డి, పద్మశాలి సంఘం అధ్యక్షుడు ఆకుబత్తిని శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులు, ఎలిగేటి నర్సయ్య, వీరబత్తిని శ్రీనివాస్, పీఏ గంగాధర్, కోర్టు శ్రీను, వాస శంకర్, బోగ రాజు, అలుస దయాకర్, బాస ప్రకాశ్, డా. షేక్ చాంద్ పాషా, చిట్ల లతఅంజన్న, బొల్లి శేఖర్, రాజేందర్, క్యాతం రాములు, ఎలుగందుల లక్ష్మణ్, భార్గవ్, జుంబర్తి కిశోర్, కోంద్ర రాజేశ్, బోగ సందీప్, రాగులు ప్రదీప్, గిరిధర్, హబీబ్, అసీం సావన్, శ్రీపాద, సంతోష్, నాగేంద్ర, అర్బాబ్, నదీం, అతాహుల్లా షరీఫ్, రోహిత్ పాల్గొన్నారు.

# విప్లవ వీరుడు, గద్దర్ కులాల్ సలాం నివాళులర్పించిన ప్రజా సంఘాల నాయకులు



భీమదేవరపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

మండలంలోని ములుకనూర్ అమర వీరుల స్తూపం వద్ద ప్రజా సంఘాల నాయకులు ప్రజా యుద్ధనౌక గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భీమదేవరపల్లి మండల జెఏసి చైర్మన్ సారయ్య మాట్లాడుతూ, తన పాటలతో ప్రజలను చైతన్యం చేసిన గద్దర్ జనం గుండెల్లో చిరకాలం జీవించే ఉంటారని అన్నారు. అణగారిన వర్గాల, పీడిత ప్రజల కోసం గద్దర్ పోరాట స్ఫూర్తి ఆదర్శమని అన్నారు. అనంతరం జడ్పీటిసి వంగ రవీందర్ మాట్లాడుతూ, జనం కోసం జన నాట్యమండలి స్థాపించి గొంతెత్తి, పాటలతో ప్రజల్లో చైతన్యం నింపిన ప్రజా గాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నియోజక వర్గ ఇన్చార్జి మాట్ల వెంకటస్వామి, తెలంగాణ అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు చెప్పాల ప్రకాష్ మాదిగ, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు మండల సురేందర్, రైతు బంధు కో. ఆర్డినేటర్ మ్యాక లాజరస్, కండే సుధాకర్, చక్రపాణి బిఆర్ఎస్ నాయకులు, దళిత సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బన్సీలాల్ పేట లో ఘనంగా బోనాల వేడుకలు

## - అమ్మవార్లకు వేలాది మంది మహిళల బోనాల సమర్పణ పాల్గొన్న కాంగ్రెస్ నేత మర్రి ఆదిత్యా రెడ్డి



సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)

బన్సీలాల్ పేట డివిజన్ లో ఆదివారం పలు అమ్మవారి ఆలయాల్లో బోనాల వేడుకలు ఘనంగా జరిగాయి. ఈసందర్భంగా వేలాది మంది మహిళలు బోనాలను నెత్తిన ఎత్తుకొని, అమ్మవార్లకు బోనాలు సమర్పించి, తమ మొక్కులను తీర్చుకున్నారు. డప్పు చప్పుళ్ళు, పోతరాజుల నృత్యాలతో ఆయా ఆలయాల పరిసరాలు పండుగ వాతావరణాన్ని సంతరించకున్నాయి. సీనియర్ కాంగ్రెస్ నేత, ఎం.సీ.ఆర్.ఎఫ్ చైర్మన్ మర్రి ఆదిత్యరెడ్డి, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ తో కలసి ఆయా అమ్మవార్ల ఆలయాలను సందర్శించి, అమ్మవారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. డివిజన్ పరిధిలోని చాచా నెహ్రూ నగర్, న్యూ బోయిగూడ, జయనగర్ కాలనీ, భోలక్ పూర్, జయప్రకాశ్ నగర్, బోయిగూడ ల్లోని శ్రీరేణుకా ఎల్లమ్మ, శ్రీతుల్జా భవానీ ఆలయం, నల్లపోచమ్మ, ఉప్పులమ్మ, రైల్ కళారంగ్ ఆలయాల్లో బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తులు తరలివచ్చారు. గాంధీ నగర్ పోలీసులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా బందోబస్తు నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎన్. విఠల్, డా. శివకుమార్ లాల్, వేదప్రకాశ్, మల్లం రమేశ్, సీ. సత్యనారాయణ, సీపీ శంకర్, బి. రమేశ్, సి. సురేశ్, పి. రాజేందర్, కె. దానయ్య, బసవరాజు పాల్గొన్నారు.

## ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో ప్రారంభమైన శ్రావణ మాస ప్రత్యేక పూజలు



**భీమదేవరపల్లి ఆగస్టు 07 (ప్రజామంటలు)**
శ్రావణమాసంలో ప్రతి ఇల్లు ఆలయాన్ని తలిపిస్తుంది. నెల రోజుల పాటు ఉదయం, సాయంత్రం భగవన్నామ స్మరణతో మారుమ్రోగుతాయి. శ్రావణ మాసంలో చేపట్టే ఇలాంటి కార్యానికైనా ఎంతో పవిత్రత ఉంటుందని భక్తుల నమ్మకం. ఈ సందర్భంగా ముత్తారం త్రికూటేశ్వర ఆలయంలో గురువారం నుండి నిజ శ్రావణమాసం ప్రారంభం సందర్భంగా శ్రావణ మాస నిత్య గోత్రనామార్చన చేయబడుతుందని ఆలయ అర్చకులు చక్రాచార్యులు తెలిపారు. రూ. 216 లు చెల్లించి భక్తులు వారి గోత్రనామాలు, పేర్లను నమోదు చేసుకొని ఆలయ అభివృద్ధిలో భాగస్వాములై, ఆ పరమశివుని కృపకు పాత్రులు కాగలరని ఆలయ చైర్మన్ కాశిరెడ్డి ఆదిరెడ్డి తెలిపారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రతిభావంతులకు ఉపకార వేతనాలు



**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
రాష్ట్ర ఐఎంఏ ఆధ్వర్యంలో జగిత్యాల ప్రభుత్వ వైద్యకళాశాలలో చదువుతున్న ఆర్థికంగా వెనుకబడిన ప్రతిభావంతులైన విద్యార్థులకు గుర్తించి 11 మందికి ఉపకార వేతనాలు అందజేయడం జరిగింది. ఒక్కొక్క విద్యార్థికి 20,000 రూపాయలు చొప్పున ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ బి.ఎన్. రావు మాట్లాడుతూ.... ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డాక్టర్ల కొరకు డాక్టర్ల యొక్క హక్కులను కాపాడుతూ సమాజానికి డాక్టర్లు సేవ చేయాలని తెలిపారు జాతీయ ఐఎంఏ ద్వారా ఆవోః గావుః చలోః అనే నినాదంతో దేశమంతటా గ్రామ గ్రామంలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు ఇట్టి కార్యక్రమంలో వైద్య కళాశాల సూపరింటెంట్ డాక్టర్ రాములు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ రఘు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ డాక్టర్ విజయరావు వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ జగన్మోహన్రావు, ఫైనాన్స్ సెక్రటరీ డాక్టర్ రాజేంద్ర కుమార్ యాదవ్ జాయింట్ సెక్రెటరీ డాక్టర్ అలీమ్ డాక్టర్ ఎమ్మెల్యేన్ రెడ్డి డాక్టర్ గురువారెడ్డి జగిత్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ తాటిపాముల సురేష్ కుమార్ కార్యదర్శి, డాక్టర్ అజయ్ రెడ్డి , కళాశాల సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి

### - అదనపు కలెక్టర్లు బిఎస్.లత, టిఎస్. దివాకర్



**జగిత్యాల ఆగస్టు 07 (ప్రజామంటలు)**
ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదులు –24, ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే సమస్యలకు అధిక ప్రాధాన్యతనిస్తూ వచ్చిన ఫిర్యాదులకు సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, టి.ఎస్. దివాకర సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి ఫిర్యాదులు, వినతులు అదనపు కలెక్టర్లు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయప్రయాలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 24 ఫిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ జిల్లా అధికారులు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గొడుగుల పంపిణి చేసిన బీజేపీ రాష్ట్ర నాయకులు సురభి నవీన్ కుమార్



**కోరుట్ల టౌన్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
కోరుట్ల పట్టణం లోని కొత్త బస్టాండ్, గోదాం రోడు గడిబుర్జ్, మరియు మెయిన్ రోడ్, కూరగాయల మార్కెట్లో కూరగాయల వ్యాపారస్తులకు రైతులకు బిజెపి పువ్వు గుర్తుతో కూడిన పెద్ద గొడుగులను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్, బిజెపి పట్టణ అధ్యక్షుడు దాసరి శేఖర్, అసెంబ్లీ కన్వీనర్ చెట్లపెల్లి సుకెందర్ గౌడ్ మరియు బీజేపీ బీజేవైఎం నాయకులు కార్యకర్తలతో కలసి పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారీ వర్షాలతో ఇబ్బందులు పడ్డ కూరగాయల వ్యాపారస్తు లు రైతులు వారిని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడం చూసి చలించి మానవతా దృక్పథంతో సేవా భావంతో గొడుగులను ఏర్పాటు చేశానని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నవీన్ కుమార్ అన్నారు ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి తిరుమల వాసు బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యులు సుధవేణి మహేష్, కౌన్సిలర్లు మాడవేణి నరేష్, పెండెం గణేష్ ప్రధానకార్యదర్శులు పోతుగంటి శ్రీనివాస్, మొలుమూరి రాజ మురళి సీనియర్ నాయకులు పీసరి నర్సయ్య, మాసం ప్రసాద్, గిన్నెల అశోక్ ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సోరుపాక రమేష్, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఐలాపురం పద్మారాణి, బీజేవైఎం అధ్యక్షులు కాలాల సాయి చందు, బీజేవైఎం జిల్లా కార్యదర్శి సడిగే మహేష్, లీగల్ సెల్ సుతారి శ్రీనివాస్, గుండేటి సంజీవ్, ఇట్యాల నవీన్, జ్ఞానేశ్వర్, ఓం ప్రకాష్, మర్రిపెల్లి నవీన్, చాంద్ పాషా, దామ శ్రావణ్, అమ్ము, పాతర్ల మణిదీప్, రమణ, లవన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేరును సార్ధకం చేసుకున్న గద్దర్

**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
గుమ్మడి విఠల్ రావు గద్దర్ పేరును సార్థకం చేసుకున్నారు. గద్దర్ చిత్రపటానికి కాంగ్రెస్ శ్రేణుల నివాళి. ప్రజా గాయకుడు గద్దర్ మృతికి సంతాపంగా సోమవారం జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో కాంగ్రెస్ నాయకులు ప్రజా గాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... గద్దర్ లోటు పూడ్చలేనిదని, తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో ఉద్యమానికి ఊపిరిపోసి, తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలకపాత్ర పోషించారని అన్నారు. జగిత్యాల జైత్రయాత్రలో తన ఆటపాటలతో ఉద్యమానికి స్ఫూర్తి నింపారు. గద్దర్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటు, ఖమ్మంలో జరిగిన బహిరంగ సభలో పాల్గొని, తన ఆట, పాటలతో కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల్లో ఉత్తేజం నింపారన్నారు. కార్యక్రమంలో గిరి నాగభూషణం, బండ శంకర్, తాటిపర్తి విజయలక్ష్మీ దేవేందర్ రెడ్డి, గాజుల రాజేందర్, పులి రాము, గుండా మధు, రఘువీర్ గౌడ్, మోయిజోద్దీన్, పీఏ గంగాధర్, అజార్, డా. షేక్ చాంద్ పాషా, నేహాల్, మస్సూర్, ఎలిగేటి నర్సయ్య, అల్లాల



రమేశ్ రావు, చిట్లు లత అంజన్న, బొల్లి శేఖర్, నాంచారి రాజు, హబీబ్, పెద్దులు, రాజేందర్, రాములు, దివాకర్, లక్ష్మణ్, చెట్టె భార్గవ్, జుంబర్తి కిశోర్, కోంఢ్ర రాజేశ్, బోగ సందీప్, రాగుల ప్రదీప్, గిరిధర్, అసీం సావన్, శ్రీపాద సంతోష్, నాగేంద్ర, అర్బాబ్, నదీం, అతాహుల్లా షరీఫ్, రోహిత్ పాల్గొన్నారు.

## పెరిగిన ధరలకు వ్యవసాయ కార్మికులకు కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలి



**ఎల్కతుర్తి ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో, తహసిల్దార్ జగత్ సింగ్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది, నిత్యవసర సరుకులు పెరిగిన సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మడి రాజుల రాములు ఆధ్వర్యంలో జరిగింది. డిమాండ్స్, వ్యవసాయ కార్మికులకు కనీస వేతన చట్టాన్ని తక్షణమే అమలు చేసి రోజు వేతనం రూ 600 ఇవ్వాలి, 57 సంవత్సరాల నిండిన ప్రతి వ్యవసాయ కార్మికుడికి పెన్షన్ ఇవ్వాలి, వ్యవసాయంలో స్త్రీ పురుషులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, వ్యవసాయ కార్మికులకు సంక్షేమానికి ప్రత్యేక లేబర్ డిపార్ట్మెంట్ ఏర్పాటు చేయాలి, వ్యవసాయ కార్మికులకు ట్రేడ్ యూనియన్ హక్కులు కల్పించాలి. వ్యవసాయ కార్మికులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. సొంత స్థలం ఉన్న వ్యవసాయ కూలీ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షలు ఇవ్వాలి. ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేసుకున్న పేదలందరికీ పట్టాలు ఇవ్వాలి,ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యురాలు,లోకిని స్వరూప, ముద్ర కోళ్ల యాదగిరి, అంబాల మమత, దుంపేటి అరుణ, సుబ్రహ్మణ్యం గుడిసె వాసులు పాల్గొన్నారు.

## చల్ గల్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాలపై అవగాహన



**జగిత్యాల రూరల్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
చల్ గల్ అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు కార్యక్రమం నిర్వహించినది అందులో భాగంగా ముర్రుపాలు ప్రాముఖ్యత గురించి తల్లులకు వివరించనైనది. ప్రసవించిన తర్వాత గంటలోపు వచ్చే పాలను ముర్రపాలు అంటారు తల్లులు తప్పనిసరిగా తమ బిడ్డకు ముర్రు పాలు పట్టడం ద్వారా ఆరు నెలల వరకు బిడ్డకు వ్యాధుల రాకుండా రక్షిస్తుందని తల్లిపాలు బిడ్డకు అమృతం వంటివని బిడ్డకు ఆరు నెలల వరకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని ఆరు నెలల తర్వాత తల్లిపాలతో పాటు అనుబంధ పోషకాహారం బిడ్డకు తినిపించాలని రెండు సంవత్సరాల వరకు కూడా బిడ్డకు తల్లిపాలు కొనసాగించాలని బిడ్డకు పాలు పట్టడం ద్వారా తల్లికి బిడ్డకు కలిగి మేలుని గురించి పూర్తి అవగాహన కల్పించినైనది. ఈ కార్యక్రమంలో చల్ గల్ గ్రామ సర్పంచ్ ఎల్లా గంగనర్సు రాజన్న, ఉపసర్పంచ్ నల్వాల పద్మ తిరుపతి, ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య, అంగన్వాడీ టీచర్స్ సమ్మక్క లక్ష్మి జైశీల ఉమారాణి, ఖలీదా బేగం, ఆశ కార్యకర్త జి. మానస, ఆయా వర్ణ, ఎస్ హెచ్ జి. సభ్యులు, గర్భిణీలు, బాలింతలు తల్లులు పాల్గొన్నారు.

# గద్దర్ కు సీనియర్ సిటీజన్స్ ఘన నివాళులు



**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
ప్రజా యుద్ధ నౌక, తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రజా గాయకుడు గద్దర్ మృతి పట్ల తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజన్స్, పెన్షనర్ల అసోసియేషన్స్ అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సంఘాల ప్రతినిధులు సోమవారం అంబేద్కర్ విగ్రహం ఎదుట ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ.... గద్దర్ అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరుపాలని ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించడం ఆయనకు సరైన గౌరవమిచ్చినట్లయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజన్స్, పెన్షనర్ల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్, ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, జగిత్యాల పట్టణ అధ్యక్షుడు పోతాంశెట్టి సతీష్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు వెలముల ప్రకాష్ రావు, ఎం.డి. యాకూబ్, పెన్షనర్ల జిల్లా కార్యదర్శి బొల్లం విజయ్, నాయకులు సయ్యద్ యూసుఫ్, పుల్లూరి సత్యనారాయణ, ఎక్బాల్, జంగిలి రామానందం, మోతె గంగారాం, మానాల కిషన్, సీనియర్ సిటీజన్స్, పెన్షనర్లు, తెలంగాణ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా గాయకుడు గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటు : మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి



**భీమదేవరపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
ప్రజా గాయకుడు గద్దర్ మరణం తెలంగాణ సమాజానికి తీరని లోటని మాజీ ఎమ్మెల్యే అలిగి రెడ్డి ప్రవీణ్ రెడ్డి అన్నారు. సోమవారం ములకనూర్ అంబేద్కర్ స్తూపం వద్ద కాంగ్రెస్ శ్రేణులతో గద్దర్ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా యుద్ధనౌకగా గద్దర్ తన పాటలతో ప్రజలను చైతన్యవంతం చేసి ఎంతోమందిలో పోరాట స్ఫూర్తిని నింపారని అన్నారు. గద్దర్ తెలంగాణ సాయుధ పోరాటంలో కీలకపాత్ర పోషించారని, ఆయన పాడిన విప్లవ గీతాలు అనేక పోరాటాలకు స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చిట్టంపల్లి ఐలయ్య, మంగ రామచంద్రం, డబ్బా శంకర్, అలుగు సంపత్, మాడుగుల చింటూ, ఆదాం, రాజయ్య, ప్రభాకర్, సదానందం తదితర కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## సాహితీ స్నేహ యాత్రలో జగిత్యాల కవులు



**కరీంనగర్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
సాహితీ గౌతమి కరీంనగర్ ఆధ్వర్యంలో చేపట్టిన సాహితీ స్నేహయాత్రలో భాగంగా దాదాపు 200 ల మంది కవులుకవయిత్రులు భాగవతం రచించిన పోతన గ్రామమైన బమ్మెర,సోమన జన్మస్థలమైన పాలకుర్తిలను సందర్శించారు. ఈ సాహితీయాత్రలో పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యాం ప్రసాద్ లాల్ నంది శ్రీనివాస్ గార్లతో జగిత్యాల కవులు ఎ. రాజమౌళి, అయిత అనిత, మహేశ్వరశర్మ, రంగ శ్రీనివాస్, నూజెట్టి రవీంద్రనాథ్ యం. సవిత, యం. భూలక్ష్మి, యం. భాగ్యలక్ష్మి, కె. సవిత, బి. మంజుల, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. మన కవుల గూర్చి నేటితరానికి తెలియజేయవలసిన అవసరం ఉందని సాహితీవేత్తలు అన్నారు.

## చేనేత కార్మికులకు టిడిపి ఆధ్వర్యంలో సన్మానం



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలుగు దేశం పార్టీ జనగామ పట్టణములోని స్థానిక 12వ వార్డు వీవర్స్ కాలనీలో పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య అధ్వర్యంలో జనగామ నియోజక వర్గ ఇంచార్జీ రామిని హరీష్ చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గర్దాసు చంద్రకళ, కందకట్ల యాదమ్మ, మాచర్ల విజయ, దోర్నాల ప్రమీల, మచ్చ రేణుక, కడవర్లు సుశీల, అంబటి శకుంతల, గట్టు పాపయ్య యెనగందుల బాలరాజు, కోన గోపాల్, పిట్టల సత్తయ్య, పుట్ట గోపాల్, మంగలపల్లి సిద్దిరాములు, వైట్ల రాజమౌళి, మాచర్ల యాదగిరి, గుండెటి సత్తయ్య, కోణం లక్ష్మయ్య, పోతన్న, విటోభ, బొడ్డు సిద్దిరాములు, మచ్చ సత్యనారాయణ, బోల్లం అంబదాస్, కోణం గోపాల్, పొద్దుటి యాదగిరి కి సన్మానం పొందారు. ఈ కార్యక్రమంలో తాళ్ళపల్లి ఏల్లేష్, చీకట్ల నవీన్ గౌడ్, పరకాల శ్రీనివాస్ గౌడ్, ఎండీ ఎక్బల్, గడ్డం కృష్ణ, గుగులోత్ కనకరాజు, గోళ్ల శ్రీనివాస్ రావు, ఏల్ల రెడ్డి, సీసా శ్రీధర్, సీరాజ్, మంచాల అరవింద్, వజ్జే పర్శరాములు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
జనగామ జిల్లాలో మిషన్ ఇంద్రధనుస్సు కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కార్యక్రమం ప్రారంభించారు. అందుకోసం ప్రత్యేక అధికారులను నియమించి సోమవారం నుండి 12వ తేదీ ఆగస్టు వరకు, స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరుగుతుందని వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రశాంత్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు వ్యాక్సిన్ తీసుకోని, కొన్ని మాత్రమే వ్యాక్సిన్లు తీసుకున్న పిల్లలకు, గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్లు వేయబడతాయని తెలిపారు.

# ప్రజా ఉద్యమ దివిటీ గద్దర్..!

గద్దర్ నిజంగానే ఓ యుద్ధనౌక..పీడిత ప్రజల చేతుల్లో ఆటంబాంబుగా పాటను పేల్చారు. పాటలతో.. మాటలతో ప్రజల చేతిలో పాశుపతాస్త్రంగా మారారు. పాటలతో ప్రపంచంలో ఉద్యమాన్ని సృష్టించవచ్చని నిరూపించిన మహానుభావుడాయన. పాటతో తెలంగాణ ఉద్యమాన్ని ఉద్రూతలూగించి...ఎందరో ఉద్యమ కారులకు ఊపిరిలూదారు. తెలంగాణ ఏర్పాటు వల్ల నష్టం లేదని.. ఈ ప్రాంత ప్రజల బాగుపడతారని భ్రమించి..కాళ్లకు గజ్జెకట్టి ఉద్యమించిన ఉద్యమసూరీడు గద్దర్. తెలంగాణ వస్తే జీవితాలు బాగుపడతాయని భావించి..తరవాత మోసపోయామని..దొరతల చేతుల్లోకి తెలంగాణ జారిపోయిందని బాధపడ్డ గద్దర్ మరో పోరాటం అవసరముందని పదేపదే చెబుతూ వచ్చారు. మరోమారు పోరాటం చేయాల్సిన అసవరం ఉందని గజ్జెకడతానని అంటూ ఉండేవారు. ఈ ఎన్నికల్లో పోటీ చేస్తానని ప్రకటించారు. తెలంగాణ ఏర్పడ్డ తరవాత ఎందరో పోరాయ యోధులు కనుమరుగుయ్యారు. వారిని తెమరుగు చేశారు. వారికి గౌరవం దక్కకుండా చేశారు. అందులో గద్దర్ కూడా ఉన్నారు. ఆయనను కనీసంగా కూడా గౌరవించుకోలేక పోయాం. పోరాటంలో చివరికంటూ రాజీపడకుండా సాగి..చివరకు తనకు తెలియకుండానే పోరాటంలో అలసి పోయాడీ ఉద్యమసూరీడు. మనతో ఉంటూనే..మనకు కానరాని లోకాలకు ఇంత తొందరగా వెళ్లి పోతారని ఎవ్వరూ నమ్మడం లేదు. పోరు తెలంగాణమా అంటూ ఉద్యమాన్ని ఉరకలెత్తించినవాడు. పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలాన్ని చూసినవాడు. ఆయన నమ్మిన సిద్దాంతం వేరు కావొచ్చు. నడిచిన బాట విభిన్నం కావొచ్చు.కాని ఆయన మానవతావాది.కుల, మత, లింగ వివక్షతలతో మనుషుల మధ్య లేచిన అడ్డుగోడలు కూలిపోవాలని కడదాకా కలగన్న వాడు.ఆధ్యాత్మికత, దైవం పట్ల ఆయన అభిప్రాయాలేవైనా అందరినీ ఆయన అమితంగా ప్రేమించాడు. అందరూ ఆయన్ని వెర్రిగా అభిమానించారు. లెఫ్టిస్టే అయినా ఎవరిపట్లా ఆయనకు వ్యతిరేకత లేదు. ఎదుటి వారి అభిప్రాయాన్ని గౌరవించే సంస్కారం ఆయనది.ఎంతో చనువుగా, ఆప్యాయంగా తన సమయాన్ని ప్రతి ఒక్రతితో పంచుకునే స్వభావం ఆయనది.పేద దళిత కుటుంబంలో పుట్టి, ప్రజాగాయకుడై, గోచీ,గజ్జె కట్టుతో పాటను ఫిరంగిలా పేల్చి, పీడితజనులకోసం నిరంతరం కొట్లాడిన ధీశాలి గద్దర్. ఆయన భౌతికంగా లేకపోయినా, ఆయన పాట జాతి గుండెల్లో స్ఫూర్తి రగిలిస్తూనే వుంటుంది. 'అమ్మా తెలంగాణమా' అంటూ ఆకలి కేకల గానమా' అంటూ సాగిన పాటల తూటా అర్ధంతరంగా మూగ బోయింది. దగాపడిన బతుకుల పక్షాన నిలబడ్డ ఈ యుద్ధనౌక తుదిపోరాటం చేయ కుండానే ఆగిపోయింది. కష్టజీవుల కన్నీళ్ల విలువ ఏంటో తెలిసిన ఉద్యమ దీప్తి మన గద్దర్. శ్రామికుల స్వేదం లెక్కగట్టలేమని పసిగట్టి, గోచీగొంగడి కట్టి, కర్రచేతబట్టి, కాలికి గజ్జెకట్టి ఇరతంరం పోరాడిన ఓ యోధుడు అలసిపోయాడు. తన ఆటాపాటలతో ప్రజల తలలో నాలుకలో..మావాడు గద్దర్ అనిపించుకుని ...మంచితనమనే మూటను పట్టుకుని పోయాడు. తూటాలను గుండెల్లో దాచుకుని కూడా గుండెనిబ్బరం కోల్పోకుండా పోరాడిన నిఖార్సయిన ఉద్యమ బిడ్డ మన గద్దర్. పాటను ప్రజల నోళ్లలో నిరంతరం నానేలా చేసిన ఘనడీ గద్దర్. గుండెల్లో తూటాను దాచుకున్న పాట.. తెలంగాణ స్వతంత్ర పొలికేకగా మారింది. పొడుస్తున్న పొద్దుమీద కాలమై నడిచిన పాట.. మధ్యలోనే ఆగిపోయింది. అప్పటికప్పుడు ఆశువుగా పదాలల్లి, పాటలను ఈటెలుగా మార్చి విసిరిన ధీశాలి. కోట్లమంది గొంతుకై ఊరూరా ఉద్యమాన్ని ఉరక లెత్తించిన తొలితరం ప్రజా గాయకుడు గద్దర్. ప్రజల భాషను..ప్రజల మాటలను తన పాటలతో ఈటెలుగా మలచిన అరుదైన కవి గద్దర్. చిన్నిచిన్న పదాలే ఆయన పాటకు చరణాలు. అందుకే ప్రజల్లోకి పాటను చొచ్చుకుపోయేలా చేశారు. సాహిత్యంలో ఇదో కొత్త ఒరవిడికి శ్రీకారం చుట్టిన సందర్భం. సాహిత్య గమనాన్ని తనవైపు తిప్పుకున్న అరుదైన కవి ఆయన. ఆధునిక సాహిత్యంలో విప్లవపంథాను శ్రీశ్రీ అనుసరిస్తే..దానిని పరిపుష్టం చేసిన మహానేత గద్దర్. అందుకే ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని వదులు కోలేదు. తన జీవితకాలం ప్రజల కోసమే బతికిన ప్రజా గాయకుడు గద్దర్.. తొలినాళ్లలో ఉద్యమ భావవ్యాప్తికి బుర్రకథను గద్దర్ మాధ్యమంగా ఎంచుకున్నా..తన సహజసిద్ద పాటతో తూటాలను పేల్చి ముందుకు దూకారు. నక్సల్‌బరీ ఉద్యమంలోనూ గద్దర్‌ది విడదీయలేని బంధం. పీపుల్స్ వార్ ఉద్యమం ఉధృతంగా ముందుకు సాగి..దొరల గుండెల్లో గునపాలు దింపింది. నిజాం పాలనకు వ్యతిరేకంగా వచ్చిన మా భూమి సినిమాలో గద్దర్ బండెనక బండి కట్టి పదహారు బండ్లు కట్టి.. ఏ బండ్లే పోతవు కొడుకో నైజాము సర్కరోడా' అనే పాటను గద్దర్ స్వయంగా పాడిన పాట దేశమంతా మార్మోగింది. గ్రామాల్లో జరుగుతున్న అన్యాయా లను, అకృత్యాలను ఎదురించడంతో పాటు ప్రజలను, ప్రత్యేకించి దళితులను మేల్కొలిపేందుకు వారిని చైతన్య పరచేందుకు జననాట్యమండలి వేదికగా చేసిన కృషి ప్రజల్లో చైతన్యదీప్తిని నింపింది. ప్రజా సమస్యలపై పోరాటం చేయడమేకాకుండా.. తనదైన పాటలతో అందరిని కదిలించిన గొప్ప ప్రజా గాయకుడు గద్దర్. గద్దర్ ప్రసంగాలు, పాటలు ప్రజలలో స్ఫూర్తి నింపాయి. అట్టడుగు వర్గాలకు గొంతుకై నిలిచారు. మీ పాటనై వస్తున్నానమ్మో..' అంటూ పాటకు మరణం లేదని, పోరాటమే పాట లక్ష్యమని గద్దర్ వర్ణించారు. సిరిమల్లె చెట్టు కింద లచ్చుమమ్మో.. లచ్చుమమ్మో..' అని దళితుల దైన్యాన్ని పాటలో వివరించారు గద్దర్. తన పాటలను తన బృందంతో కలిసి క్యాసెట్లు, ఆల్బమ్స్, సీడీలుగా చేసి ప్రజలను చైతన్యం చేశారు. గద్దర్ గళం వినిపించిందంటే.. వేలాదిగా క్యాసెట్లు, సీడీలు అమ్ముడు పోయేవి. 1980 దశకంలో గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కడ చూసినా గద్దర్ పాటలే వినిపించేవంటే అతిశయోక్తి కాదు. ప్రజలపై జరుగుతున్న అకృత్యాలను, అణచివేతలను ఎదుర్కొనేందుకు నక్సలైట్ ఉద్యమం పుట్టిందని భావించేవారు గద్దర్. నక్సలైట్ల ఉద్యమానికి సానుకూలంగా పాటలు పాడే వారు. 'పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా.. పోరు తెలంగానమా' అనే పాట ఉద్యమంలో మరింత ఊపునిచ్చింది. తన గళంతోనే సమస్యలపై పోరాటాన్ని సాగించారు. ప్రజల్లో ప్రత్యేక రాష్ట్ర కాంక్షను, పోరాట పటిమను మేల్కొలిపారు. ఆయన పాటలు ఉద్యమానికి కొత్తరూపును ఇచ్చి ముందుకు తీసుకెళ్లాయి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




"ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు ఒక కథను ప్రచురిస్తున్నాం. ముఖ్యంగా బాలల కథలకే ప్రాధాన్యత ఇస్తున్నవిషయాన్ని గమనించి ఉంటారు. ఇందులో ప్రచురించిన కథలలో, ఎంపిక చేసిన వాటిని "యూ ట్యూబ్ " లో కూడా పెట్టగలము. కథకులు ఈ విషయాన్ని గమనించి, సంభాషణలు చిన్నవిగా, వర్ణన తక్కువగా, సూటిగా విషయాన్ని చెప్పే కథలను పంపండి. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు....

-ఎడిటర్

## పరిష్కారం...



రోడ్డు ప్రక్కల వ్యర్థాలను పారవేస్తున్న సాలమ్మను వారించాడు క్రాంతి. " అమ్మా ఆ వ్యర్థాలను అల ఇష్టాను సారంగ పారవేస్తే భూమిలోని ఓజోన్ పొర దెబ్బతింటుంది. అల వేయకండి" అంటే "ఏం.. పొరఅదేమి నాకు తెలవదు అందరూ వేస్తున్నారు నేనూ వేస్తున్న అయినా చెత్త బైట కాక ఎక్కడ వేసుకుంటాం అంది. "చెత్తను వేసుకోవటానికి మునిసిపల్ బండి వస్తుంది ఈసారి అందులో వేయండి " అన్నాడు. "ఆ బండి ఓ సారి వస్తుంది, ఓ సారి రాదు " అంది సాలమ్మ. " రాకున్నా చెత్తను ఓ చోట కుప్ప పెట్టి మనమే కాల్చేయాలి " అన్నాడు. "అంత ఓపిక లేదు బాబు వెళ్ళినీ పని చూసుకో "అని విస విస వెళ్ళింది సాలమ్మ. వీళ్ళకు ఎలా చెప్పాలో అర్థం కాలేదు క్రాంతికి. తాను చూస్తుండగానే కొంతమంది చుట్టు ప్రక్కల వాళ్ళు ప్లాస్టిక్ కవర్స్, మిగిలిన చెత్త అంతా రోడ్డు ప్రక్కనే పారబోస్తు కనిపించారు. అది చూసి తట్టుకోలేక పోయాడు క్రాంతి. లాభం లేదు వీరందరిని చైతన్య పరచాలి అని ఆలోచించి ఆ రోజు సాయంత్రం 4 గంటలకు అక్కడ డాక్యుమెంటరీ చిత్ర ప్రదర్శన ఏర్పాటు చేశాడు. ఆ వీధి వీధి అంత అక్కడికి వచ్చారు. క్రాంతి వారి ని ఉద్దేశించి "ఇప్పుడొక మంచి సినిమా మీకు చూపించాబోతున్న. దీని పేరు పరిష్కారం " అని ఆన్ చేశాడు. పర్యావరణం దెబ్బతినకూడదంటే వ్యర్థమైన వాటిని ఏమి భూమి పై వేయరాదు. ప్లాస్టిక్ చాలా ప్రమాదకరం అనే అంశంతో ఈ డాక్యుమెంటరీ ప్రారంభమైంది. వ్యర్థాలు భూమి పై ఉండటం వలన భూ సారం తగ్గి, భూ గర్భ జలాలు అడగంటాయి. పచ్చని చెట్లు ఎండిపోయాయి. పశువులకు గడ్డి లేక డొక్కలు తెరచుకున్నాయి, పంటలు పండక మానవాళి అల్లాడుతోంది. గుక్కెడు నీళ్ళు దొరకడమే గగనమవుతోంది. ఇలా సాగుతోంది డాక్యుమెంటరీ. అందరూ ముక్కున వేలు వేసుకుని కన్నార్పకుండ చూస్తున్నారు. "మనం మన భావి తరాలు బాగుండాలంటే వ్యర్థాలు, ప్లాస్టిక్ భూమి పై వేయకూడదు. పర్యావరణాన్ని రక్షించండి ఈ సమస్యకు పరిష్కారం మీ చేతుల్లోనే ఉంది." అని ముగిసింది. అది చూసి అందరూ " అలాగే బాబు మా చుట్టూ ఉన్న వ్యర్థాలను కాల్చివేస్తాం, ప్లాస్టిక్ ను ఎక్కడా పారవేయం చెత్త అంతా మునిసిపల్ బండిలోనే వేస్తాం, అది రానప్పుడు కాల్చి వేస్తాం. స్వచ్ఛ క్రమశిక్షణ పాటిస్తాం " అన్నారు. అందులో సాలమ్మ కూడా ఉంది. "అవును మేమందరం పర్యావరణాన్ని రక్షించుకుంటాం "అన్నారు అందరూ. వారిలో వచ్చిన మార్పుకు సంతోషించాడు క్రాంతి.

**కనుమ ఎల్లారెడ్డి, తాడిపత్రి,93915 23027.**

## మనకు ప్రత్యేక స్థానం ఉంది..


ప్రపంచంలో మహిళలుగా మనకు ప్రత్యేక స్థానం ఉంది. ఏ పనినైనా చేపట్టి అందులో విజయం సాధించగల నైపుణ్యాలు మన దగ్గర ఉన్నాయి. అయితే అనుకున్నది సాధించగల ఓర్పు, నేర్పు మాత్రమే కాదు.. వివిధ అంశాలకు సంబంధించి మరెన్నో ప్రత్యేకతలు మన సొంతం. ఇంకా మనకు సంబంధించిన కొన్ని ఆసక్తికరమైన విషయాల గురించి తెలుసుకుందాం... ఇప్పుడు ప్రపంచమంతా టెక్నాలజీ వైపు పయనిస్తోంది. కంప్యూటర్ ప్రోగ్రామింగ్తో ఎన్నెన్నో అద్భుతాలు సృష్టిస్తున్నారు. అయితే మొట్టమొదట కంప్యూటర్ ప్రోగ్రామింగ్ చేసింది ఒక మహిళే అన్న విషయం చాలామందికి తెలియదు. అవును.. లండన్‌కు చెందిన అడా లవ్‌లేస్ అనే మహిళ 1843వ సంవత్సరంలో కంప్యూటర్ ప్రోగ్రామింగ్ చేశారు. పురుషులతో పోల్చుకుంటే మనలో రకరకాల రంగులను గుర్తించే నైపుణ్యం ఎక్కువగా ఉంటుందట. ఈ విషయంలో 20 శాతం ఎక్కువ కచ్చితత్వంతో గుర్తిస్తామట. ఉదాహరణకు పురుషులు నీలం రంగును ఒక్కటే గుర్తించగలిగితే, మహిళలు అందులోనే ఉండే మరో నాలుగు వైవిధ్యాలను కూడా గుర్తించగలరట.రుచిని గుర్తించడంలో మనమే టాప్. ఎందుకంటే నాలుకలో ఉండే రుచి మొగ్గలు మగవారి కంటే మనలోనే ఎక్కువగా ఉంటాయట.రోజులో ఒక మహిళ సుమారు 20 వేల పదాలను ఉచ్చరిస్తుందట. అదే పురుషులైతే కేవలం 7 వేల పదాలను మాత్రమే మాట్లాడతారట. మెదడులో ఉండే కొన్ని రకాల ప్రోటీన్లే ఇందుకు కారణమని పరిశోధనల్లో వెల్లడైంది. పురుషుల కంటే మహిళల గుండె వేగంగా కొట్టుకుంటుందట. పురుషుల గుండె నిమిషానికి 70 నుంచి 72 సార్లు కొట్టుకుంటే అదే మహిళల గుండె 78 నుంచి 82 సార్లు కొట్టుకుంటుందట.

## సామాజిక జీవితాన్ని...

# అక్షరబద్ధం చేసిన యశోదారెడ్డి

### ఆగస్టు 8...పాకాల యశోదారెడ్డి జయంతి

ఆమె తెలంగాణ గర్వించ దగిన సాహితీ మూర్తి. తెలంగాణ సజీవ భాషను తన రచనల్లో వాడి పలువురి మన్ననలు పొందిన సాహితీవేత్త. ఆకాశవాణిలో తెలంగాణ మాండలికంలో ప్రసంగం చేసిన తొలి రచయితగా పేరు గడించారు. తెలుగు ప్రాచీన సాహిత్యంపై ఆమె చేసిన ప్రసంగాలు బహు పండిత ప్రశంసా పాత్రాలు అయినాయి. ఆమె పలు రచనలు మన్ననలకు నోచుకున్నాయి. ఆమే ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షురాలుగా పని చేసి గుర్తింపు పొందిన పాకాల యశోదారెడ్డి.



"పాకాల యశోదారెడ్డి సంస్కృతాంధ్ర భాషల్లో విదుషీ మణి, పరిశోధకురాలు, సాహిత్య విమర్శకురాలు. వచన కవిత్వం కూడా వ్రాసారు. . ఆమె వేదికలమీద అనర్గళంగా ఉపన్యసించి మంచి వక్తగా పేరు తెచ్చుకున్నారు. ఆమె వాగ్ధాటికి శ్రోతలు తన్మయులయ్యే వారు. అచ్చమైన తెలుగు, సుదీర్ఘమైన సంస్కృత సమాసాలతో కూడిన ప్రసంగాలు విన ఇంపుగా ఉండేది. ఆమె దివాకర్ల వేంకటవధాని శిష్యురాలు. 1950 దశకారంభం నుంచే ఆమె ఆలిండియా రేడియోలో "మహాలక్ష్మి ముచ్చట్లు" అని వినిపించేది.

యశోదా రెడ్డి (ఆగష్టు 8, 1929 – అక్టోబర్ 7, 2007) ప్రముఖ రచయిత్రి. ఉస్మానియా విశ్వ విద్యాలయం తెలుగు శాఖలో ఆచార్యులుగా పనిచేసి, పదవీ విరమణ గావించారు. పలు సాహిత్య విమర్శనా గ్రంథాలు రాశారు. కథా సంపుటాలను వెలువరించారు. పాకాల యశోదారెడ్డి 1929, ఆగష్టు 8 న పాలమూరు జిల్లా ( నాగర్‌కర్నూల్ జిల్లా), బిజినేపల్లిలో సరస్వతమ్మ, కాశిరెడ్డి దంపతులకు ఆమె జన్మించారు. యశోదారెడ్డి మూడవ తరగతి వరకు మహబూబ్ నగర్ లో, ఉన్నత పాఠశాల విద్యను హైదరాబాద్, నారాయణగూడ లోని బాలికల ఉన్నత పాఠశాలలోను పూర్తి చేశారు. రాజబహద్దూర్ వెంకట్రామిరెడ్డి ప్రోత్సాహంతో కళాశాల విద్య కొనసాగించి, ఉస్మానియా విశ్వ విద్యాలయం నుండి తెలుగు, సంస్కృత భాషలలో స్నాతకోత్తర విద్య పూర్తి చేశారు. జర్మన్ భాషలో, భాష శాస్త్రంలో డిప్లొమా చేశారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం లోనే తెలుగులో హరివంశాలు" అను అంశంపై పరిశోధన చేసి డాక్టరేట్ పట్టా పొందారు.

1976లో అలీఘర్ విశ్వ విద్యాలయం నుండి డి.లిట్ అందుకున్నారు. యశోదారెడ్డికి హిందీ, ఉర్దూ, కన్నడ భాషల్లో ప్రావీణ్యంతో పాటు, జర్మన్ భాష తో కూడా పరిచయం ఉండేది. ఆమె భర్త ప్రపంచ ప్రఖ్యాత చిత్రకారుడు పి. టి. రెడ్డి గా సుపరిచితులైన పాకాల తిరుమల్ రెడ్డి. జె.జె.ఆర్ట్ కళాశాలలో చదువుకుని, కొన్నాళ్ళు లాహోర్లో పనిచేసి హైదరాబాదు తిరిగి వచ్చిన తిరుమలరెడ్డి, ఆమె వక్తృత్వ ప్రతిభను చూసి, పి.టి.రెడ్డి ఆకర్షితుడై 1947లో ప్రేమ వివాహం చేసుకున్నారు. తిరుమల్ రెడ్డి గీసిన అనేక చిత్రాలకు ఆమే స్ఫూర్తి. యశోదారెడ్డి కూడా స్వతహాగా కళాపిపాసి. ఆమె రకరకాల ఇత్తడి విగ్రహాలను హాబీగా సేకరించే వారు. పి.టిరెడ్డి సాంగత్యంతో వాటిలోని కళానైపుణ్యాన్ని, వైటభవాన్ని ఆమె గుర్తించ గలిగేవారు. భర్త చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేసినపుడు ఒక కార్యకర్తగా పని చేసి అది విజయవంతం అయ్యేందుకు దోహదపడేది.

1955లో హైదరాబాద్, కోఠి మహిళా కళాశాలలో అధ్యాపకురాలిగా ఉద్యోగ జీవితం ప్రాంభించారు. తరువాత రీడర్‌గా, ప్రొఫెసర్‌గా ఉస్మానియా విశ్వ విద్యాలయంలో పనిచేసి, ఎందరో పరిశోధకులకు మార్గదర్శియై, 1989లో పదవీ విరమణ పొందారు. ఆమె ధర్మశాల, ఎచ్చమ్మ కథలు తదితర కథా సంపుటాలను వెలువరించారు. యశోదా రెడ్డి వందకు పైగా కథలు వ్రాసినా వాటిలో 63 మాత్రమే పుస్తక రూపంలో రావడం జరిగింది. ఆమె ప్రచురించిన మూడు కథా సంపుటాల్లో, మావూరి ముచ్చట్లు (1973) కథా సంపుటి 1920-40 నాటి తెలంగాణ గ్రామీణ జీవన విధానాన్ని చిత్రీకరిస్తే, ఎచ్చమ్మ కథలు (1999) 1950-70 నాటి తెలంగాణ సంస్కృతికి ప్రతీకలు,

ధర్మశాల (2000) కథా సంపుటి 1980-1990 నాటికి తెలంగాణ సమాజంలో వచ్చిన మార్పులకు దర్పణం పట్టింది. ఈ మూడు కథా సంపుటాల్లో ఈమె తెలంగాణ భాషను, యాసను, సంస్కృతిని, సామాజిక జీవితాన్నిఅక్షర బద్ధం చేశారు. మావూరి ముచ్చట్లు, ఎచ్చమ్మ కథలు, పాలమూరు జిల్లా మాండలికంలో వ్రాస్తే, ధర్మశాల కథా సంపుటిని మాత్రం వ్యవహారిక తెలుగు భాషలో లిఖించారు.

యశోదారెడ్డి కథలు తెలంగాణ జనజీవన సంస్కృతిను, తెలంగాణా మాండలిక నుడికారానికి అద్దం పడతాయి. ఎచ్చమ కథలకు ముందుమాటలో "ఒక జాతి సంస్కృతిలో ఆ జాతి జీవన విధానం ప్రతిఫలిస్తుంది. ఈ సంస్కృతీ సర్వస్వం ఆ జాతి భాషలో నిక్షిప్తమై జీవిస్తుంది. ఆ భాష ఆ జాతికి ప్రత్యేకమైన ఆచార వ్యవహార, ఆర్థిక, రాజకీయ, సామాజిక మూలధాతువులను జీర్ణించుకొని రససిద్ధిని పొంది జాతీయాల్లో, పలుకుబళ్లలో, సామెతల్లో పొందుపడి ప్రభుత్వాన్ని నెరుపుతుంది. ఒక భాషలో ఒక నానుడి కానీ, సామెత కానీ, జాతీయం కానీ అలవోకగా పుట్టదు. ఆయా జాతీయులు, తలలు పండినవారి అనుభవాన్ని వీడబోసి నిగ్గుదేల్చిన సారమే ఈ నుడికారపు ఇంపుసొంపులు. అందుకే అవి భాషకు జీవనాడి. ప్రాణ ధాతువుల వంటివి అని అభిప్రాయడిన యశోదారెడ్డి...తన కథల నిండా తెలంగాణ నుడికారపు సొంపులకు పెద్దపీట వేశారు. యశోదారెడ్డి కథారచయిత్రిగానే కాకుండా కవయిత్రిగా కూడా ప్రసిద్ధులే. ఆమె రాసిన కవితలు అనేక పత్రికలలో ముద్రించ బడ్డాయి. స్వయంగా తానే తన కవితలను 'ఉగాదికి ఉయ్యాల , భావిక అనే రెండు సంపుటాలగా వెలువ రించారు. మలేషియాలో జరిగిన తెలుగు సమ్మేళనంలో కవయిత్రిగా పాల్గొని, ప్రశంసలందు కున్నారు.

పారిజాతా పహరణం, ఉత్తర హరివంశం, తెలుగు సామెతలు, ఆంధ్ర క్రియా స్వరూపమణి దీపిక మొదలగు పుస్తకాలకు సంపాదకత్వం వహించి, విలువైన పీఠికలను రాసి, వెలువరించారు. ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, లలిత కళా అకాడమీ, సంగీత అకాడమీలలో సభ్యురాలిగా పని చేశారు. ఆంధ్ర సారస్వత పరిషత్, జానపద కళా సాహిత్య సంస్థలతో ఆమెకు అనుబంధం ఉండేది. యశోదారెడ్డి 2007, అక్టోబర్ 7 న హైదరాబాదులో మరణించారు.



రామ కిష్టయ్య సంగన భట్ల..
9440595494



జాతీయ చేనేత దినోత్సవ సందర్భంగా జనగామ జిల్లా వీవర్స్ కాలనీ నుండి హైదరాబాద్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న 12వ వార్డు కౌన్సిలర్ గుర్రం భూలక్ష్మి, ఇన్చార్జి భారతి సొసైటీ అధ్యక్షుడు గుర్రం నాగరాజు, క్లస్టర్ అధ్యక్షులు కోడం శ్రీనివాస్

## న్యూ అశోక్ నగర్ లో తల్లిపాల వారోత్సవాలు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 07 ( ప్రజామంటలు)**
సికింద్రాబాద్ నియోజకవర్గం బౌద్ధనగర్ డివిజన్ లోని న్యూ అశోక్నగర్ సేవా సంఘ కమ్యూనిటీ హాల్ లో ఐసీడీఎస్ సికింద్రాబాద్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ ప్రకారం ఉద్యోగస్థులైన తల్లిదండ్రులు కూడ తమ పిల్లలకు తల్లిపాలను పట్టించడం కొనసాగించాలనే నినాదంతో ముందుకు వెళ్తున్నట్లు సీడీపీవో సునంద తెలిపారు. ఈసందర్భంగా తల్లిపాల ప్రాముఖ్యతను తెలియ చేసే వివిధ రకాల వీడియోలను ప్రదర్శించారు. తల్లిపాల ప్రాముఖ్యత గురించి స్థానిక గర్భిణీలు, బాలింతలు, తల్లులకు అవగాహన కల్పించారు. బిడ్డ పుట్టిన వెంటనే గంట లోపు ముర్రపాలు, ఆరు నెలల వరకు నీరు తాగించకుండా కేవలం తల్లిపాలనే తాగించడం వలన బిడ్డ మానసికంగా, శారీరకంగా చక్కటి ఎదుగదల ఉంటుందని, బిడ్డ భవిష్యత్ బాగుంటుందని అంగన్ వాడీ సూపర్ వైజర్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బౌద్ధనగర్ డివిజన్ కార్పొరేటర్ కంది శైలజ, అంగన్ వాడీ సూపర్ వైజర్లు జాహ్నవి, జ్యోతి, కవిత, అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## జనగామలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా జనగామ జిల్లాలో ఆగస్టు 1 నుంచి 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను నిర్వహించున్నారు. తల్లిపాల ప్రాముఖ్యతపై సోమవారం మాత శిశు ఆరోగ్య కేంద్రంలో అవగాహనలో గర్భినిలకు, బాలింతలకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూలి బిడ్డ పుట్టిన వెంటనే గంటలోపు ముర్రపాలు తాగించాలని, ఇవి అమృతంతో సమానం కాబట్టి చిన్నారుల్లో రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలలో శిశువులకు కావలసిన అన్ని పోషక పదార్థాలన్నీ పూర్తి మోతాదులో ఉంటాయి కాబట్టి మొదట 6 నెలలపాటు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలి ఆరు నెలల తర్వాత అదనపు ఆహారంతో పాటు రెండు సంవత్సరముల వరకు తల్లిపాలు పట్టడం వలన బిడ్డకు మేదస్సు అభివృద్ధి చెందుతుంది. తల్లిపాలు తాగే పిల్లలు ఆరోగ్యంగా పెరుగుదల తో పాటు రోగనిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. పిల్లలకు సౌకర్యంగా ఎలా పాలు ఇవ్వాలో పద్దతులను గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హాస్పిటల్ సూపరిన్డెంట్ డాక్టర్ సుగుణాకర్ రాజు, సూపర్ వైజర్లు పూర్ణిమ, పుష్ప, పోషణ్ అభియాన్ జిల్లా సమన్వయకర్తలు రాజశేఖర్ రెడ్డి, లక్ష్మి నారాయణ, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## బోనాల జాతరలో కాంగ్రెస్ నేత డా. కోట నీలిమ



**సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
బన్సీలాల్ పేట డివిజన్ లోని వివిధ ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాల్లో ఆదివారం జరిగిన బోనాల జాతర వేడుకలల్లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కోట నీలిమ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె ఆయా ఆలయాలను సందర్శించి, అమ్మవార్లను దర్శించుకొని, పూజలు నిర్వహించారు. బోయిగూడలోని అమ్మవారి ఆలయంలో స్థానిక మహిళలు డాక్టర్ కోట నీలిమాను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ డిక్లరేషన్ పోస్టర్ ఆవిష్కరణ



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాల పై ఛార్జ్ షీట్ ని యూత్ డిక్లరేషన్ పోస్టర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిసర దిలీప్ రెడ్డి ఆవిష్కరించారు. జనగామ నియోజకవర్గ కార్యాలయంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు యాట క్రాంతి కుమార్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. అనంతరం దిలీప్ మాట్లాడుతూ.... యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ పార్టీకి వెన్నెముక లాంటిదని, రాబోవు తెలంగాణ ఎలక్షన్స్ లో యువజన కాంగ్రెస్ నాయకులందరు బలంగా పనిచేసి కీలక పాత్ర పోషించాలని, టిఆర్ఎస్ బిజెపి వైఫల్యలను ఎప్పటికప్పుడు ఎండగట్టలని సూచించారు. యూత్ కాంగ్రెస్ నాయకులందరూ ప్రతి గ్రామ గ్రామన డోర్ టు డోర్ క్యాంపెనింగ్ వెళ్లి యూత్ డిక్లరేషన్ ను, రైతు డిక్లరేషన్ ను ప్రజల్లోకి విస్తృతంగ తీసుకువెళ్ళాలని యువతి యువకులకు రైతులకి కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రాగానే అమలు చేసే పథకాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాసం పల్లి లింగాజీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ధర్మపురి శ్రీనివాస్, ఓబీసీ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్ చింతకింది మల్లేష్, బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు లోక్కుంట్ల ప్రవీణ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏం.డి మాజిద్,తరిగొప్పుల మండల అధ్యక్షులు ఏడెల్లి శ్రవణ్ రెడ్డి,ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి కర్రె రాజశేఖర్, బాలనే నరేష్ గౌడ్, బొక్క సుజాయ్ కుమార్, సుల్తాన్ గోవిందా రెడ్డి, గుండేటి రామచందర్, ఇర్ల లక్ష్మణ్, యటా, నాగరాజు, పులిగిల్ల శివ విజయ్ నిమ్మ కరుణాకర్ రెడ్డి, శివకుమార్, నరేందర్, బుర్ర నరేష్ గౌడ్, లొంక ప్రవీణ్, బత్తిని నిఖిల్, అన్ని మండలాల ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆబాద్ లయన్స్ సేవలు అభినందనీయం



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
గత పది సంవత్సరాలుగా వెంకిర్యాల ప్రాథమిక పాఠశాలను దత్తత తీసుకుని విద్యార్థుల కు సహకరిస్తున్న లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ సేవలు అభినందనీయం అని సమావేశంలో పలువురు కొనియాడారు. లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ ఆధ్వర్యంలో బుధవారం మధ్యాహ్నం నిర్వహించిన వితరణ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దూడల రమేశ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో క్లబ్ అద్యక్షుడు శ్రీ భాష్యం రఘు, ముఖ్యఅతిథిగా తక్షణ పూర్వ జిల్లా గవర్నర్ కన్నా పరశురాములు పాల్గొని మాట్లాడారు. పబ్బా చంద్రశేఖర్ రీజియన్ కార్యదర్శి పుట్టినరోజు సందర్భంగా 6000 రూపాయల విలువ చేసిన మైక్ సెట్ ను అందించారు. 1 నుండి 5వ తరగతి చదువుతున్న ఫస్ట్, సెకండ్ ర్యాంకు విద్యార్థులకు క్యాష్ అవార్డు, పెన్నులు, పెన్సిల్స్, నోట్ బుక్స్ విద్యార్థులకు పంపిణీ చేసారు. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ.... విద్యార్థుల విద్యాభ్యాసం తో పాటు వారి అవసరాలను గుర్తించి దాతల ద్వార సమకూరుస్తున్న ఉపాధ్యాయులను, పది సంవత్సరాలుగా ఈ పాఠశాల విద్యార్థుల అవసరాలకు తగ్గట్టుగా చేయూతనిస్తున్న వితరణశీలి పబ్బ చంద్రశేఖర్ సేవానిరతిని అభినందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి, పాశికంటి శ్రీశైలం,ట్రెజరర్ వడిచర్ల ప్రవీణ్ , పాఠశాలచైర్మెన్ టి. అశోక్ గౌడ్, ఉపాధ్యాయునిలు ఎన్. లలిత, బి. విద్యా రాణి, బి. భాగ్యలక్ష్మి ,సిహెచ్ జగదాంబ, ఆయాలు లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**అన్న ప్రసాద వితరణ:**
లయన్ పబ్బా చంద్రశేఖర్ పుట్టిన రోజు సందర్భంగా మాతా శిషు సంరక్షణ ఆసుపత్రి లో లయన్స్ క్లబ్ ల ద్వరా నిర్వహిస్తున్న నిత్య అన్న ప్రసాద వితరణ కు ఈ చంద్రశేఖర్ ఆర్థిక సహాయం చేసినందుకు కార్యక్రమ కో ఆర్డినేటర్ లయన్ జైన రమేశ్ అభినందనలు తెలిపారు. అబాద్ క్లబ్ సభ్యులతో పాటు సూర్య క్లబ్ రవి నాయక్, శ్రీసాయి అద్యక్షుడు అంబటి రాజయ్య, నల్లా యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# గద్దర్ చిత్ర పటానికి నివాళులు అర్పించిన : మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
జనగామ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రజా గాయకులు గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.... ప్రజా గాయకుడు, అందరికి ఆప్తుడు, తెలంగాణ పాటకు ప్రపంచ వ్యాప్త కీర్తి తెచ్చిన ప్రజా వాగ్గేయకారుడు గద్దర్గా ప్రసిద్ధ పొందిన గుమ్మడి విఠల్ మరణించడం యావత్ తెలంగాణ ప్రజలకు దిగ్భ్రాంతి, దుఃఖాన్ని కలిగించిందిని అని తెలిపారు. వారి మరణం యావత్ తెలంగాణ ప్రజలకు తీరనిలోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి అధికార ప్రతినిధి సుధాకర్ గౌడ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చారబుడి దయాకర్ రెడ్డి, జనగామ జిల్లా నాయకులు జిల్లెల్ల సిద్దారెడ్డి, దళిత రత్న డాక్టర్ రాజమౌళి, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, కిసాన్ కాంగ్రెస్ జనగామ పట్టణ అధ్యక్షులు మోటే శ్రీనివాస్, లీగల్ సెల్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలేటి సిద్దిరాములు, బోట్ల నర్సింగరావు, జనగామ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ రామగుల్ల విజయ్ కుమార్, జనగామ మండల నాయకులు లింగాల నర్సిరెడ్డి, జనగామ నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ పిట్టల సతీష్, బండారు శ్రీనివాస్, తాటి కనుకస్వామి, బైరాన్ పల్లి గ్రామ ఉప సర్పంచ్ జి. వీరభద్ర, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి క్రాంతి, గందమల్ల కమలాకర్, బిర్రు సత్యనారాయణ, బచ్చన్నపేట నాయకులు అల్యాల రమేష్, మల్కపేట గ్రామ ఉప సర్పంచ్ బాల్ సింగ్, ఎనగందుల వెంకటేష్ , ఎదునూరి యాదగిరి, సిద్దెంకి గ్రామ అధ్యక్షులు బాల మైసయ్య, యూత్ కాంగ్రెస్ జనగామ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ యాదవ్, కొమ్మూరి యువసేన జనగామ మండల అధ్యక్షులు బక్క ప్రవర్ధన్, జనగామ మండల కొమ్మూరి యువసేన వైస్ ప్రెసిడెంట్ గాజుల రాజు యాదవ్, వనం శ్రీనివాస్, బోట్ల సిద్దులు, చింతకుంట్ల శ్రీనివాస్, ఎం. మహేష్ పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో లష్కర్ లో టీడీపీ జెండా ఎగురవేస్తాం

## - సికింద్రాబాద్ పార్టీ ఇంచార్జీ వల్లారపు



**సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గంలో విజయం సాధించి, తెలుగుదేశం పార్టీ జెండాను ఎగురవేస్తామని పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ అన్నారు. సోమవారం బౌద్ధనగర్ లో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ ముఖ్యనాయకుల సమావేశంలో మాట్లాడుతూ.... తెలుగుదేశం పార్టీ ఎక్కడికి పోలేదని, ఇంకా నేటి వరకు సామాన్యుడి గుండెలో భద్రంగా ఉందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతిని క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు తెలుగు తమ్ముళ్ళు ఇప్పటి నుంచి ప్రతి వాడ, గల్లీ, బస్తీ పర్యటించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీని మరిత పటిష్ఠ పర్చుడానికి ప్రతి కార్యకర్త శ్రమించాలని కోరారు. ప్రజా సమస్యలపై పోరాడుతూ, ప్రజలతో మమేకం కావాలని అన్నారు. ఈనెల 23 నుంచి తెదేపా తెలంగాణ అద్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తలపెట్టిన బస్సు యాత్రను సికింద్రాబాద్ సెగ్మెంట్ లో విజయవంతం చేయడానికి తీసుకొను చర్యల గురించి సమావేశంలో చర్చించారు. సమావేశంలో బౌద్ధనగర్ డివిజన్ టీడీపీ ప్రెసిడెంట్ గరిగె ప్రవీణ్ కుమార్, నాయకులు శ్రీనుయాదవ్, పొట్టి శ్రీను, వెంకటస్వామి, పిట్ల శంకర్, మంద మురళి, సుధాకర్ రాజు, ప్రవీణ్, చంద్రమోహన్‌బీ సత్తన్న, రవి, విజయ్ గౌడ్, ఇమ్రాన్ పాల్గొన్నారు.

## ప్రజా యుద్ధనౌక, కవి, గాయకుడు గద్దర్ కు బిఎస్పి నివాళులు



**జనగామ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
జనగామ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ లో ప్రజా యుద్ధనౌక కవి, గాయకుడు గద్దర్ కు బిఎస్పి నాయకులు నివాళులర్పించారు. నియోజకవర్గ ఇన్చార్జి జేరుపోతుల కుమార్ అధ్యక్షతన జిల్లా ఇన్చార్జి నిర్మాల రత్నం మాట్లాడుతూ.... తెలంగాణ కోసం ఊరు ఊరు పల్లె పల్లె తిరిగి తన పాటలతో మాటలతో తెలంగాణ యాస భాషలలో మాట్లాడి ప్రజలను ఎంతో ఆకర్షించి ప్రజల హృదయాలలో ఉన్న మహా గొప్ప నాయకుడు గద్దర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి ఇరువు మహేందర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ మడిపడిగా చంద్రశేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు నాగులపల్లి అశోక్, నియోజవర్గ ఉపాధ్యక్షులు బక్క మారయ్య, మండల ఇన్చార్జి జేరిపోతుల మల్లేశం, మండల అధ్యక్షులు మామిడి సుధాకర్, పట్టణ ఇన్చార్జి రోడ్డ సుధాకర్, చిటకూరు నరసయ్య, పిల్లిట్ల నీలాద్రి, కత్తుల నాగరాజు, చింతకింది సాయి, పాలమకుల రమేష్ పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

### - సిఐటియు నాయకులు34



**హుజురాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
గ్రామపంచాయతీ ఉద్యోగులు, కార్మికులు పలు సమస్యలపై గత 33 రోజుల నుండి సమ్మె చేస్తూన్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని జేఏసీ జిల్లా నాయకులు కొప్పుల శంకర్ అన్నారు. ఆయన ఆధ్వర్యంలో హుజురాబాద్ డివిజన్ స్థాయి కార్మికులతో హుజురాబాద్ ఎంపీడీవో కార్యాలయం నుండి భారీ ర్యాలీగా వెళ్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలి వద్ద రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం (సిఐటియు) కరీంనగర్ జిల్లా నాయకులు కదిరే రమేష్, హుజురాబాద్ మునిసిపల్ రంగం (సిఐటియు) నాయకులు ఎండీ అజ్జూ, అధ్యక్షులు తూముల కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి, పలు గ్రామపంచాయతీలో నుండి కారోబార్లు పారిశుద్ధ కార్మికులు ఎలక్ట్రిషన్లు పంపు డ్రైవర్లు, ట్రాక్టర్ డ్రైవర్లు, దాదాపుగా 200 మంది కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం అర్హులు దరఖాస్తు చేసుకోండి చివరి తేదీ ఆగస్ట్ 10 ఎంపిడిఓ లంకపల్లి భాస్కర్



**భీమదేవరపల్లి ఆగస్టు 07 (ప్రజామంటలు)**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన గృహలక్ష్మీ పథకానికి అర్హులైన అభ్యర్థులు ఆగస్టు 10 లోపు దరఖాస్తు చేసుకోవాలని సోమవారం ఎంపీడీవో లంకపల్లి భాస్కర్ అన్నారు. ఈ పథకానికి అర్హులు రెండు రూములు, బాత్రూం నిర్మించుకొనుటకు స్వంత భూమి కలిగియుండాలి. కుటుంబ సభ్యుల పేరు మీద ఆహార భద్రత కార్డు కలిగి ఉండాలి. నివాస ధ్రువీకరణ కోసం ఆధార్ లేదా ఓటర్ కార్డు కలిగి ఉండాలి. అర్హత కలిగిన దరఖాస్తు దారులు సంబంధిత పత్రాల జిరాక్స్ సెట్ తో మండల తహసిల్దార్, ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీకి ప్రొసిడింగ్ జారీ

**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**
రాయికల్ మండలంలోని ప్రైవేట్ పాఠశాలల్లో పాత్రికేయుల పిల్లలకు 50 శాతం రాయితీ కల్పించాలని రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ (రి) సభ్యులు 22 జూన్ 2023 తేదీన జిల్లా విద్యాధికారి కార్యాలయంలో వినతిపత్రం సమర్పించగా స్పందించిన జిల్లా విద్యాశాఖ అధికారి జగన్ మోహన్ రెడ్డి సోమవారం ఈ మెయిల్ ద్వారా రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ (రి)కి ప్రొసీడింగ్ ఉత్తర్వులను పంపించడం పట్ల జర్నలిస్టులు హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రయివేట్ పాఠశాలల్లో చదివే రాయికల్ మండలంలోని వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించేందుకు తగు చర్యలు తీసుకోవాలని మండల విద్యాధికారికి సంబంధిత ప్రొసీడింగ్ ప్రతిని పంపినట్లు జిల్లా విద్యాధికారి తెలిపారు. రాయికల్ వర్కింగ్ జర్నలిస్టుల పిల్లలకు స్కూల్ ఫీజులో 50 శాతం రాయితీకి ప్రొసీడింగ్ జారీ చేసిన జిల్లా విద్యాధికారికి రాయికల్ ప్రెస్ క్లబ్ వెల్ఫేర్ సొసైటీ (రి) అధ్యక్షులు నాగిరెడ్డి రఘుపతి, ప్రధాన కార్యదర్శి ఎర్దండి జితేందర్, ఉపాధ్యక్షులు కనికరపు లక్ష్మణ్, సహాయ కార్యదర్శి ఓరుగంటి భీమరాజు, కోశాధికారి కోమటిరెడ్డి కృష్ణారెడ్డి కార్యవర్గ సభ్యులు జవ్వాజి నర్సయ్య, వాసం లింబాద్రి, చెప్పెల్లి మారుతి, అందె రంజిత్ లు కృతజ్ఞతలు తెలిపారు.




ప్రజాయుద్ధ నౌక గద్దర్ హైదరాబాద్ లో సోమవారం జరిగిన అంత్యక్రియలో జనగామ జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దిగోజు నర్సింహచారి పాల్గొని నివాళులర్పించారు. వీరి వెంట దిగోజు సాంబయ్య చారి, సారబోజు రాజు, షాపెల్లి రాజు, సిద్ధి రాములు పాల్గొన్నారు.



హుజురాబాద్ నూతన ఆర్డీవో గా ఎస్. రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆర్డిఓను సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముదిరాజ్ డిమాండ్లతో 'జై ముదిరాజ్' సినిమా



**సికింద్రాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

ముదిరాజ్ జాతి దశాబ్దాల కాలంగా ఎదుర్కొంటున్న సమస్యలు, వెనకబాటు తనం, ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రధాన ఇతివృత్తంగా 'జై ముదిరాజ్' అనే సినిమా రూపుదిద్దుకొంటుంది. వరుణ్ తేజ్ దర్శకత్వంలో మధులత నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ పార్ట్ పూర్తి అయిందని, ప్రస్తుతం డబ్బింగ్ దశలో ఉందని యూనిట్ సభ్యులు తెలిపారు. గత కొన్నేండ్లుగా ముదిరాజ్ లు అనేక డిమాండ్ల కై పోరాడుతున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదని, బీసీ డీ నుంచి బీసీ ఏ లోకి వెంటనే మార్చాలని, విద్యా, ఉద్యోగ, రాజకీయ పదవుల్లో ముదిరాజ్ లకు జనాభా ప్రతిపాదికగా రిజర్వేషన్లు ప్రకటించాలని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పొట్లకాయల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. తాను కూడ జై ముదిరాజ్ సినిమాలో ఓ పాత్ర చేస్తున్నట్లు వెల్లడించారు. సోమవారం తనకు సంబందించిన డబ్బింగ్ ను రికార్డింగ్ థియేటర్ లో చెప్పినట్లు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

## ఇంకా పాత కమీషనర్ సంతకాలేనా?!

### 35 వ వార్డు కౌన్సిలర్ హనుమండ్ల జయశ్రీ



**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

జగిత్యాల మున్సిపాలిటీకి కొత్త కమీషనర్ జాయిన్ అయి, దాదాపు 7 రోజులు అవుతున్న, ఇప్పటి వరకు డిజిటల్ కీ , డిజిటల్ సైన్ కానీ ఇంకా తయారు చేయించకుండా తాత్సర్యం చేస్తూ, పాత కమీషనర్ నరేష్ తో కొన్ని పైళ్ళ పైన మరియు చెల్లింపుల సంబంధించిన వాటి పైన, రికార్డులపైన సంతకాలు తీసుకుంటూ ఉన్నతాధికారులను కావాలని తప్పుదోవ పట్టిస్తున్నారని 35 వ వార్డు కౌన్సిలర్హనుమండ్ల జయశ్రీ ఒక ప్రకటనలో ఆరోపించారు. అలాగే గృహలక్ష్మి పథకానికి కుల, ఆదాయ ధృవీకరణ పత్రాలు అవసరం. కాని ఎమ్మార్వో డిజిటల్ కీ, తయారుచేయించక పోవడం వల్ల లబ్ధిదారులు ఎమ్మార్వో ఆఫీస్ వద్ద పడిగాపులు పడుతున్నారని, వెంటనే డిజిటల్ సైన్, డిజిటల్ కీలు అందుబాటు లోకి వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



ప్రజా గాయకులు, కవి, రచయిత గద్దర్ పార్థీవ దేహాన్ని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ ఆదివారం రాత్రి దర్శించి పూల మాల వేసి నివాళులు అర్పించారు. గద్దర్ తో ఉన్న అనుబంధాన్ని వినోద్ కుమార్ గుర్తు చేసుకున్నారు.

# గొల్లపల్లి మండలంలో జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



**గొల్లపల్లి ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని గొల్లపల్లి మండలంలోని పద్మశాలి సంఘాల ఆధ్వర్యంలో జాతీయ చేనేత కార్మిక దినోత్సవ వేడుకలు మండలం లోని శ్రీరాములపల్లె, చందోలి, రాపల్లె, వెనుగుమట్ల, రాఘపట్నం తిరుమలపురం (పీ.డీ) రంగదామునిపల్లె లక్ష్మీపురం గ్రామాల్లో ఘనంగా నిర్వహిచారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు చౌటపపల్లి తిరుపతి సంఘ సభ్యులు మార్కండేయ మహాముని నేత కార్మికుల చిత్రపటాలకు పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించామని తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి అంకం భూమయ్య కోరుట్లలో ఆగస్టు 13న, నిర్వహించే పద్మశాలి యుద్ధభేరి గోడప్రతిని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పద్మశాలి యుద్ధభేరి అధిక సంఖ్య లో పాల్గొని ఐక్యతను చాటి సభను విజయవంతం చేయాలని కోరారు. చేనేత కార్మికులకు రాజకీయ సామాజిక ఆర్థిక హక్కులు సాధనకై కృషి చేయాలని ప్రభుత్వం కార్మికులకు పూర్తి స్థాయి సబ్సిడీపై మరమగ్గాలు అందించాలని అలాగే సాధారణ ప్రమాదభీమా సౌకర్యం కల్పించాలనీ సందర్భంగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కోశాధికారి అందే లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎలగందుల శంకర్, గౌరవ అధ్యక్షులు గాజంగి సత్తయ్య, సలహాదారులు గూడూరు రాజన్న, యూత్ అధ్యక్షులు అంకం రవి, అంకం లక్ష్మీనారాయణ, సామల వీరస్వామి, జడల సమ్మయ్య, గుండేటి సత్యనారాయణ, చౌటపల్లి రమేష్, ఆడెపు సంజీవ్ వివిధ గ్రామాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా టీఎన్జీవోల సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం




**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

టీఎన్జీవో కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్ మరియు ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ గారి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్ మరియు జిల్లా కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈనాటి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ లో గత కొన్ని సంవత్సరాలు గా కాంట్రాక్ట్ పద్దతి లొ విధులు నిర్వహిస్తూ ఇటీవలే ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు రెగ్యులరైజ్ చేయబడి విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులు పాల్గొని టిఎన్జీవో జగిత్యాల జిల్లా సంఘం యొక్క సభ్యత్వం తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు భోగ శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ముందు ఉంటుందని, ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను సకాలంలో అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ %డ% హెల్త్ ఫోరం అధ్యక్షులు రాజేశం, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు వినయ్, సాయి, రాములు, కల్పన ఉద్యోగులు పాల్గొన్నారు.

# శిశువుకు జీవితకాల రక్షణ అమ్మ పాలు ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్ర ఆర్ఎంఓ డా. నవీన

తల్లి రొమ్ము పాలను బిడ్డకు ఇవ్వడం వల్ల శిశువుకు జీవిత కాల వ్యాధి నిరోధకశక్తి రక్షణ కలగడమే కాకుండా తల్లికి కూడా ఆరోగ్య సిద్ధిస్తుందని ప్రభుత్వ మాతా శిశు ఆరోగ్య కేంద్ర ఆర్ఎంఓ డా. నవీన అన్నారు. ఈ రోజు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ముగింపు సందర్భంగా శాతవాహన లయన్స్ క్లబ్ నిర్వహించిన కార్యక్రమంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించే కరపత్రాలను విడుదల చేసి మాట్లాడుతూ.... బిడ్డ పుట్టిన తొలి గడియల్లో లభించే ముర్రుపాలను తప్పనిసరిగా పిల్లలకు పట్టించాలని అవగాహన కల్పించారు. సంపన్న కుటుంబాల్లో తల్లులు రొమ్ముపాలు ఇవ్వడానికి ముందుకు రాకపోవడంతో పిల్లల రోగనిరోధకశక్తి తగ్గుతుందని హెచ్చరించారు. క్లబ్ అధ్యక్షులు లయన్ యాదగిరి శేఖర్ రావు మాట్లాడుతూ..... ప్రపంచ తల్లిపాల వారోత్యవాల్లో భాగంగా ఆసుపత్రిలో ప్రసవానికి వచ్చిన తల్లులను పండ్లు పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమ సౌజన్య ప్రదాతలు లయన్ బుచ్చి రెడ్డి, బి.



నరసింగరావు లతో పాటు జిల్లా అదనపు కార్యదర్శి లయన్ కెప్టెన్ డా. బుర్ర మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి లయన్ ఏ లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, లయన్ సిహెచ్ రాజి రెడ్డి, ఇతర లయన్స్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా తల్లులకు కరపత్రాలు, పండ్లు పంపిణీ చేశారు.

# టీడీపీ కోరుట్ల పట్టణ కమిటిని నియమించిన మానుక ప్రవీణ్ కుమార్

**కోరుట్ల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

కోరుట్ల నియోజకవర్గంలోని బడుగు బలహీన వర్గాలు మైనార్టీస్, పద్మశాలి, ఎస్సిలకు తెలుగుదేశం పార్టీ కమిటీలో పూర్తి ప్రాధాన్యము కల్పించినట్టు కోరుట్ల నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మానుక ప్రవీణ్ కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజులలో తెలంగాణలో నిశ్శబ్ద విప్లవం రానుందని తెలుగుదేశం పార్టీకి మంచి రోజులు వస్తాయని అన్నారు. తెలంగాణలో ఐటీ రంగంలో ఎన్నో వేల ఉద్యోగాలు అవకాశం కల్పించిన ఘనత టిడిపి పార్టీదని, హైదరాబాద్ అన్ని రంగంలో అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందని అన్నారు. కొత్త తెలుగుదేశం పార్టీ కమిటీలు పార్టీ పూర్వ వైభవం కొరకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినారు. అనంతరం నూతన కమిటీని నియమించారు. కోరుట్ల తెలుగుదేశం పార్టీ కమిటీ అధ్యక్షులుగా ఎనుగందుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా ఎండి రఫీదిన్ మైనార్టీ ఉపాధ్యక్షులు, కటకం మహాదేవ్ ఉపాధ్యక్షులుగా బాలే మారుతి, తెడ్డు రాజ్యం, ఉపాధ్యక్షులు చిరంజీవి, పట్టణ కార్యదర్శి చదువత్తుల నరహరి, పట్టణ కార్యదర్శి మచ్చ లక్ష్యం పతి, పట్టణ కార్యదర్శి కోడూరి వేణుగోపాల్,ఎడ్ల ప్రభాకర్, పట్టణ సహాయ కార్యదర్శి కుసుమ స్వామి, పట్టణ సహాయ కార్యదర్శి: ఎనుగందుల వెంకటేశం, పట్టణ సహాయ కార్యదర్శి, ఇక్బాల్ పట్టణ సహాయ కార్యదర్శి బొరే నరేందర్, కోశాధికారి బాదం మోహన్, ప్రచార కార్యదర్శి జక్కని రమేష్, కార్యవర్గ సభ్యులుగా అంజయ్య ఎం.డి. జుబేర్, ప్రకాష్, అల్లే దశరథం, సాయి కిషోర్ లను నియమించారు.

## స్పెక్ట్రమ్ అకాడమీ స్టడీ సర్కిల్లో విజయోత్సవ సంబరాలు



**జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

జిల్లాలోని స్పెక్ట్రమ్ అకాడమీలో విజయోత్సవ సంబరాలు సోమవారం చోటుచేసుకున్నాయి. జిల్లాకు చెందిన నలుగురు విద్యార్థులు సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పోస్టులకు ఎంపికగా అందులో ఇద్దరు విద్యార్థులు స్పెక్ట్రమ్ అకాడమీ స్టడీ సర్కిల్ కు సంబంధించిన వారు. జగిత్యాల మహాలక్ష్మి నగర్కు చెందిన కీర్తిశేషులు పడాల రవీందర్ ఉమా కుమారుడైన పడాల రాజేశ్వర్ సివిల్ ఎస్సైగా ఎంపికయ్యారు. బీర్పూర్ మండలం నర్సింహులపల్లికి చెందిన వెయ్యి కిరణ్ ఏఎస్ఐ గా ఫింగర్ ప్రింట్ బ్యూరో సిఐడి విభాగంలో ఎంపికయ్యారు కీలకపాత్ర పోషించిన వారి తల్లిదండ్రులకు, కుటుంబ సభ్యులకు మరియు స్పెక్ట్రమ్ అకాడమీ డైరెక్టర్ నాగరాజుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డైరెక్టర్ నాగరాజు మాట్లాడుతూ తను స్వామి వివేకానంద స్ఫూర్తితో చెప్పిన వాక్యాన్ని గుర్తు చేసుకుంటూ ఒక ఆలోచన స్వీకరించండి దాని గురించి ఆలోచించండి దాని గురించే కలగనండి. మీ నరనరాల్లో ఆలోచనలను జీర్ణించకపోనివ్వండి, మిగతా ఆలోచనలు పక్కకు పక్కకు పెట్టండి ఇలా చేస్తే విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుందని తెలిపారు.

## ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమ నేత, గద్దర్ కు ఘన నివాళులు




**ఎల్కతుర్తి ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

ఎల్కతుర్తి మండల కేంద్రంలో బస్టాండ్ కూడలి వద్ద గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన మండల కాంగ్రెస్ నాయకులు వారు మాట్లాడుతూ.... ప్రజా గాయకుడు, ఉద్యమ నేత గద్దర్ మరణించడం చాలా బాధాకరమని, గద్దర్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ప్రజా కళలు, జానపదం ఉన్నంతవరకు ప్రజా కవి గద్దర్ పేరు చిరకాలం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుకినే సంతాజి, యూత్ కాంగ్రెస్ సిద్దిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ మండ సుమన్ గౌడ్, దేవకర్ కృష్ణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు అంబాల శ్రీకాంత్, యూత్ నాయకుడు, శనిగరం కృష్ణ బాబులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల పట్ల ప్రభుత్వం వైఖరి గర్హనీయం

### - టిపిసిసి రాష్ట్ర ఎన్ అర్ ఐ కన్వీనర్ డా. షేక్ చాంద్ పాషా



**కరీంనగర్ జగిత్యాల ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుంచి గల్ఫ్ కార్మికుల పట్ల వ్యవహారిస్తున్న తీరు గర్హనీయం అని టిపిసిసి రాష్ట్ర ఎన్ అర్ ఐ కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించిన సమావేశం లో అయన మాట్లాడుతూ ఉద్యమ సమయంలో గల్ఫ్ కార్మికులను ఆదుకుంటామని, అవసరం అయితే ప్రభుత్వం భూములు అమ్మి అయిన గల్ఫ్ సంక్షేమం కొరకు నిధులు కేటాయిస్తామని చెప్పిన మాటలు నేటికీ నీటి మూటలాయ్యాయని విమర్శించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోరకు రు. 500 కోట్లు ఏర్పాటు తో మృతుల కుటుంబలకు లక్ష స్థానంలో రూ. 5 లక్షలు ఇస్తామన్న హామిని తుంగలో తొక్కిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ఆనాటి ఎమ్మెల్యే, ప్రస్తుత శాసన మండలి సభ్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గారు పలుమార్లు గల్ఫ్ కార్మికుల పక్షాన నివేదించిన ప్రభుత్వం నుంచి స్పందన కరువు అవడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి గల్ఫ్ కార్మికుల సంక్షేమంతో పాటు, గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి చర్యలు చేపట్టి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో గల్ఫ్ కార్మిక కుటుంబాలు ఓటు తోనే ప్రభుత్వానికి సమాధానం చెప్తాయన్నారు.

## ఎఫ్.సి.ఐ. సెంట్రల్ కమిటీ మెంబర్ను సన్మానించిన న్యాయవాదులు



**హుజూరాబాద్ ఆగస్ట్ 07 (ప్రజామంటలు)**

జాతీయ ఆహార సంస్థ సెంట్రల్ కమిటీ మెంబర్ గా తెలంగాణ రాష్ట్రం నుండి హన్మకొండ జిల్లా భీమారంనకు చెందిన బూర సురేందర్ గౌడ్ ఎంపిక కావడం పట్ల హుజురాబాద్ కుసంబంధించిన న్యాయవాదులు హర్షం వ్యక్తం చేశారు. హుజురాబాద్ లో జరిగిన ఓ కార్యక్రమం లో న్యాయవాదులు బూర సురేందర్ గౌడ్ ను సన్మానించారు. ఈ సందర్భంగా బూర సురేందర్ గౌడ్ మాట్లాడుతూ నాకు సహకరించిన బిజెపి పార్టీ పెద్దలకు, ముఖ్యంగా హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే హుజురాబాద్ ప్రాంత న్యాయవాదులు బాణాల శ్యాం సుందర్, కొరిమి నరసింహస్వామి, ఎర్రోళ్ల రమేష్ మరియు రిటైర్డ్ ఎంఈఓ జమదగ్నిలకు ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## రోడ్డు అడిగితే రాళ్ల దాడి



దాచేపల్లి,: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గంలోని వైకాపాలో వర్గపోరు మరోమారు బహిర్గతమైంది. దాచేపల్లి మండలం పొందుగల పంచాయతీ శ్రీనివాసపురంలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వంలో ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్నారు. చివరగా ఓ ఇంటి వద్దకు వెళ్లిన ఎమ్మెల్యేను వీధిలో మిగిలిన రోడ్డు వేయాలని వైకాపా నేత ఒకరు కోరారు. త్వరలో రోడ్డు వేయిస్తానంటూ ఎమ్మెల్యే వెళ్లిపోయారు. అనంతరం స్థానికులు, పార్టీ శ్రేణులు, పోలీసులు భోజనాలకు ఉపక్రమించారు. ఈలోపు మరో వైకాపా నేత కుమారుడు కొందరిని వెంట తెచ్చుకుని రోడ్డు కోసం ప్రశ్నించిన నాయకుడి ఇంటిపైకి రాళ్లు విసిరారు. దాంతో అందరూ ఇంట్లోకెళ్లి తలుపులు వేసుకున్నారు. ఇంటి లోపల రాళ్లు పడ్డాయి. బయట తలుపులు పగులగొట్టారు. ద్విచక్రవాహనాన్ని ధ్వంసం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి దాడి చేస్తున్నవారిని అక్కడినుంచి పంపించారు. ఒకే సామాజికవర్గమైన ఈ రెండు కుటుంబాలు వైకాపాలోనే ఉన్నాయి. దగ్గరి బంధుత్వమూ ఉంది. ఎమ్మెల్యేను ప్రశ్నించిన వైనాన్ని మనసులో పెట్టుకున్న ఆ నేత సొంత పార్టీ నాయకుడి ఇంటిపైనే దాడికి దిగారు. భయాందోళనకు గురైన బాధిత కుటుంబీకులు పోలీసులను ఆశ్రయించడంతో గ్రామంలో పికెట్ ఏర్పాటుచేశారు. ఫిర్యాదు అందలేదని దాచేపల్లి పోలీసులు చెప్పారు.

## మాండౌస్ తుపాను బాధిత రైతులకు అందని సాయం



తిరుపతి:తుపాన్ల కారణంగా జిల్లాకు చెందిన రైతులు ఏటా నష్టపోతున్నారు. గత ఏడాది డిసెంబరులో వచ్చిన మాండౌస్ తుపాను కారణంగా జిల్లాలోని శ్రీకాళహస్తి, సత్యవేడు, సూళ్లూరుపేట, గూడూరు మండలాల పరిధిలో పంటలకు నష్టం వాటిల్లింది. ముఖ్యంగా వరి, మిరప, మినుము పంటలకు నష్టం అధికంగా ఉంది. అధికారుల లెక్కల ప్రకారం 33 శాతంపైగా వరిలో నష్టపోయిన రైతులు సుమారు 495 మందికి చెందిన సుమారు 287.44 హెక్టార్లు ఉన్నట్లుగా అధికారులు గుర్తించారు. 33 శాతానికి పైగా ఇసుక మేటలు వేసిన పంట 27.3 హెక్టార్లు ఉన్నట్లు లెక్కలు తేల్చారు. ఇప్పటికే ప్రభుత్వానికి నివేదికలు పంపించారు. ఇంతకంటే ఎక్కువ నష్టం జరిగినట్లు అన్నదాతలు తెలిపారు. వరితోపాటు మిరప రైతులు భారీగా నష్టపోయారు. పంట నష్టం అంచనాలు అధికారులు క్షేత్రస్థాయిలో సక్రమంగా గుర్తించలేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఏదీ పరిహారం?.. వరి సాగుచేసి నష్టపోయిన రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం కేవలం విత్తనాలు అందించింది. వరిపైరు ఏపుగా పెరుగుతున్న సమయంలో తుపానుతో నేలకొరిగిందని చెబుతున్నారు. విత్తనాల కొనుగోలుతో పాటు కూలీలకు, దుక్కిదున్నేందుకు పెట్టిన పెట్టుబడి మొత్తం నీటి పాలైందని అంటున్నారు. అధికారులు రూపొందించిన నివేదిక ప్రకారం 33శాతానికిపైగా పంట నష్టం జరిగిన దానికి సైతం ఇప్పటి వరకు పరిహారం ఇవ్వలేదని తెలిపారు.

## తెగిపోయిన గూడ్స్ రైలు లింక్



మధిర:ఖమ్మం నుంచి విజయవాడ వైపు వెళ్తున్న గూడ్స్ రైలు లింకు తెగిపోవడంతో పలు రైళ్ల రాకపోకలకు కొద్దిసేపు అంతరాయం కలిగింది. బొగ్గులోడుతో వెళ్తున్న గూడ్స్ రైలు లింకు ఖమ్మం జిల్లా మధిర పట్టణం సమీపంలోని వైరానది బ్రిడ్జి వద్ద మధ్యాహ్నం 12 గంటల సమయంలో తెగిపోయింది. దీంతో విడిపోయిన బోగీలతో సహా ఇంజిన్ అరకిలోమీటరు దూరం వెళ్లి ఆగిపోయింది. గార్డ్, డ్రైవర్ అప్రమత్తతో ప్రమాదం తప్పింది. తర్వాత బోగీలను తీసుకొచ్చి గూడ్స్‌కు కలిపారు. దీంతో మోటమర్రి రైలు నిలయంలో కృష్ణా, ఇంటర్‌సిటీ ఎక్స్‌ప్రెస్ రైళ్లను సుమారు 3 గంటలపాటు నిలిపివేయడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.

## గుంతకల్లు రైల్వే అభివృద్ధికి రూ,8406 కోట్ల కేటాయింపు

గుంతకల్లు గుంతకల్లు రైల్వే డివిజన్ అభివృద్ధిలో పలు అభివృద్ధి పనులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.8406 కోట్లు కేటాయించినట్లు డిఆర్‌ఎం వెంకటరమణారెడ్డి తెలిపారు. స్థానిక డిఆర్‌ఎం కార్యాలయంలోని సమావేశ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గుంతకల్లు రైల్వే డివిజన్ కేంద్రంలోని ట్రాక్షన్ లోకో షెడ్ నిర్మాణానికి రూ.5.06 కోట్లు, గుంతకల్లు–ధర్మవరం మార్గమధ్యలో ట్రాక్ పునరుద్ధరణకు రూ.40 కోట్లు, నడికుడి–శ్రీకాళహస్తి నూతన రైలు మార్గం ఏర్పాటుకు రూ.202 కోట్లు కేటాయించిందని తెలిపారు. అదేవిధంగా వాడి, గుత్తి, రేణిగుంట బైపాస్ లైన్ల నిర్మాణానికి రూ.383 కోట్లు, గుంటూరు–గుంతకల్లు డబ్లింగ్ లైన్ల నిర్మాణ పనుల కోసం రూ.950 కోట్లను కేటాయించిందన్నారు. అదేవిధంగా కల్లూరు–ధర్మవరం డబ్బింగ్ లైన్ల పనులను పూర్తి చేయడంతో పాటు డివిజన్ పరిధిలోని 17 స్టేషన్లను అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఎడిఆర్‌ఎంలు సూర్యనారాయణ, సుధాకర్, డిసిఎం రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఏఆర్ఎస్ భూములపై వైకాపా కన్ను

కర్నూలు,: రాష్ట్రంలో వైకాపా జిల్లా కార్యాలయాలకు విలువైన ప్రభుత్వ భూములు, కార్పొరేషన్ స్థలాలను కట్టబెట్టే ప్రక్రియ కొనసాగుతోంది. తాజాగా నంద్యాలలోని ప్రాంతీయ పరిశోధన స్థానం (ఆర్ఏఆర్ఎస్) భూములను వైకాపా కార్యాలయానికి కేటాయించడంపై సర్వత్రా విమర్శలు వస్తున్నాయి. పార్టీ కార్యాలయానికి స్థలం కేటాయించాలంటూ వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్‌రెడ్డి గతేడాది కలెక్టర్‌ను కోరారు. ఆర్ఏఆర్ఎస్‌లోని సర్వేనంబరు 370ఏ/1బిలో ఎకరా స్థలం కేటాయిస్తూ ఈ ఏడాది జనవరి 5న అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ఈ భూమి విలువ బహిరంగ మార్కెట్‌లో రూ.15–20 కోట్ల వరకు ఉండగా, ప్రభుత్వ విలువ రూ.1,93,60,000గా చూపించారు. ఏడాదికి రూ.వెయ్యి అద్దె చెల్లించేలా ఒప్పందం చేసి విలువైన స్థలం అప్పగించినట్లు సమాచారం. ఈ స్థలంలో ప్రస్తుతం ఆర్ఏఆర్ఎస్ ఉద్యోగుల క్వార్టర్లు ఉన్నాయి. ఇందులో నాలుగు క్వార్టర్లను వైకాపా కార్యాలయంగా మార్చేందుకు అడుగులు పడుతున్నాయి. చిత్రమేమిటంటే.. ప్రస్తుతం ఈ నాలుగు క్వార్టర్లలోని ఓ క్వార్టర్‌లో సుజానమ్మ అనే అటెండరు నివసిస్తూ నెలకు రూ.5 వేల అద్దె చెల్లిస్తున్నారు. ఇలా చూసినా.. ఈ 4 క్వార్టర్లకు ఏడాదికి మొత్తంగా రూ.2.40 లక్షల అద్దె వస్తుంది. వైకాపా కార్యాలయానికి కేవలం రూ.వెయ్యి అద్దెతో కట్టబెట్టడం వివాదాస్పదమైంది. ఈ క్వార్టర్లలో అద్దెకుంటున్న రెగ్యులర్, ఒప్పంద ఉద్యోగుల కుటుంబాలు వెంటనే ఖాళీ చేయాలని, నాలుగు క్వార్టర్ల స్థలం వేరేవారికి



అప్పగించామని.. ఇది రెవెన్యూ ఆధీనంలో ఉందంటూ అధికారులు సెల్‌ఫోన్‌లో హెచ్చరించిన ఆడియో సందేశం సామాజిక మాధ్యమాల్లో విస్తృతమవుతోంది. దీనిపై పరిశోధన స్థానం ఏడీఆర్ వెంకటేశ్వర్లు వివరణ కోరగా.. తన దృష్టికి రాలేదని సమాధానమిచ్చారు. కర్నూలు నగరంలోనూ విలువైన స్థలాలను దక్కించుకునేందుకు పావులు కదులుతున్నాయి. ఎకరంన్నర స్థలానికి తగ్గకుండా కేటాయించాలంటూ ఉన్నతాధికారులకు వైకాపా నాయకులు ప్రతిపాదించారు. అనుకూలంగా ఉన్న స్థలాల వివరాలివ్వాలని రెవెన్యూ అధికారులను కోరడంతోపాటు రాజ్‌విహార్‌లోని ఆర్టీసీ స్థలం, టీజీ కళాక్షేత్రం ఎదురుగా ఎకరాపైగా ఉన్న ఆర్అండ్‌బీ క్వార్టర్ల స్థలం, ఆర్ఎస్ సర్కిల్‌లోని 1.60 ఎకరాల ఆగ్రోస్ స్థలం, సిల్వర్ జూబ్లీ కళాశాల సమీపంలోని స్థలాలను ప్రతిపాదించారు. ఈ స్థలాలు నగర నడిబొడ్డులో ఉండటంతో రూ.కోట్లలో ధర పలుకుతోంది.

## రాజధాని అంశంపై ఈనెల 23న సుప్రీంలో విచారణ



దిల్లీ: ఏపీ రాజధాని అమరావతి పై దాఖలైన పిటిషన్ల విచారణ అంశం సుప్రీంకోర్టు లో ప్రస్తావనకు వచ్చింది. పిటిషన్లను త్వరితగతిన విచారించాలని జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం వద్ద రాష్ట్ర ప్రభుత్వ తరఫున సీనియర్ న్యాయవాది నిరంజన్‌రెడ్డి ప్రస్తావించారు. దీనిపై అమరావతి ప్రాంత రైతులు, ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవాదులు స్పందిస్తూ ఈ కేసులో తమకు న్యాయస్థానం ఇచ్చిన నోటీసులు జనవరి 27న అందాయని పేర్కొన్నారు. ఆరోజే తాము ఈ విషయాన్ని ప్రస్తావించేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ విచారణ జరగనందున తమకు ఇప్పటి నుంచి కనీసం 2 వారాల సమయం ఇస్తే కౌంటర్ దాఖలు చేస్తామని తెలిపారు. రైతుల తరఫు న్యాయవాదులకే ఇతర ప్రతివాదుల తరఫు న్యాయవా దులు సమర్థించారు. ఇరుపక్షాలు ప్రస్తావించిన అంశాలపై చర్చించిన అనంతరం ఈ కేసు తదుపరి విచారణను ఫిబ్రవరి 23కి వాయిదా వేస్తున్నట్లు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ నాగరత్న ధర్మాసనం స్పష్టం చేసింది. ఆలోపు ప్రతివాదులు కౌంటర్ దాఖలు చేయాలని.. మరోవైపు ప్రభుత్వం కూడా ఆలోపు సమా ధానం ఇవ్వాలని ఆదేశించింది. రాజధానిని నిర్ణయించుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి లేదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు గతేడాది మార్చి 3న ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ రాష్ట్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. హైకోర్టు తీర్పునకు అనుకూలంగా పలువురు రైతులు సుప్రీంకోర్టులో పిటిషన్లు వేశారు. వాటిపై గతేడాది నవంబరు 28న సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. నాడు కేసు విచారణను జనవరి 31కి వాయిదా వేశారు. కానీ ఆరోజు విచారణకు రాలేదు. ఈ నేపథ్యంలో తదుపరి విచారణ తేదీని (ఫిబ్రవరి 23) సుప్రీంకోర్టు ఖరారు చేసింది.

# ఆక్వారంగం.. ఆశాభంగం..!

అమలాపురం:కొంతకాలంగా విదేశాలకు ఎగుమతుల్లేక, గిట్టుబాటు ధరల్లేక సంక్షోభంలో కొట్టుమిట్టాడుతున్న ఆక్వా రైతులకు ప్రభుత్వం తాజాగా మరో ఝలక్ ఇచ్చింది. రొయ్యల చెరువులకు ఇప్పటివరకు అందిస్తున్న విద్యుత్తు రాయితీని ఈ–ఫిష్ సర్వే ఆధారంగా ఎత్తివేసేందుకు రంగం సిద్ధం చేస్తోంది. దీని ఆధారంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా సగంపైగా ఆక్వా సర్వీసులకు ఫిబ్రవరి నుంచి విద్యుత్తు రాయితీని ఎత్తి వేశారు. తాజా నిర్ణయంతో రైతులు ఆందోళన బాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. రెండుమూడు నెలలుగా క్షేత్ర స్థాయిలో సచివాలయ మత్స్యశాఖ సహాయకులతో ఈ–ఫిష్ సర్వే నిర్వ హించి, దాని ఆధారంగా విద్యుత్తు రాయితీకి అర్హులైన రైతుల జాబితా రూపొందించి, వారికి మాత్రమే రాయితీ వర్తింపజేయాలని నిర్ణయించారు. దీనిలో భాగంగా సర్వే నంబర్ల ఆధారంగా అక్కడ సాగవుతున్న పంటను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు. ఆక్వా జోన్‌లో ఉండి, నిబంధనలకు అనుగుణంగా సాగవుతున్న రొయ్యల చెరువులను మాత్రమే సిబ్బంది ఆన్‌లైన్ చేశారు. దీంతో ప్రభుత్వం మంజూరు చేసిన అనుమతుల ప్రకారం సాగవుతున్న చెరువులకు మాత్రమే రాయితీ వర్తింపచేస్తూ, నిబంధనలకు విరుద్ధంగా సాగవుతున్నచెరువులకు రాయితీ తొలగించనున్నట్లు తెలుస్తోంది. ఆక్వా చెరువులకు అనుమతులు, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు మత్స్యశాఖ సిబ్బంది పని. నెలకిందట వరకు నిర్వహించిన గ్రామసభల్లో ఆక్వా జోన్ పరిధిలోకి వచ్చిన సర్వే నంబర్ల వివరాలు ఆన్‌లైన్‌లో నమోదుచేసినా గెజిట్ ఇప్పటికీ విడుదల చేయలేదు. గతంలో కొందరు అధికారులు ఇష్టారీతిన తప్పుడు సర్వే నంబర్ల ఆధారంగా అనుమతులు మంజూరు చేయగా.. అక్రమంగా అనుమతులు పొందిన రైతులు ఈ–ఫిష్ సర్వేలో అడ్డంగా దొరికిపోయారు. దీంతో రాయితీ కోల్పోయి



లబోదిబోమంటున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా ఆక్వా రైతులకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వర్తింపజేయాలనే ఉద్దేశంతో గతంలోనే పంచాయతీ కార్యాలయాల వద్ద ఆక్వా జోన్ల విస్తీర్ణం, కొన్ని గ్రామాలను ఆక్వా జోన్ల పరిధిలోకి తీసుకొచ్చే విషయమై గ్రామసభలు నిర్వహించారు. దీనికి కూడా నిబంధనలు విధించారు. కొత్త ప్రాంతాన్ని ఆక్వా జోన్ పరిధిలోకి తీసుకురావాలంటే అక్కడ 60 శాతం వ్యవసాయేతర భూములు కానీ, రొయ్యల చెరువులుగానీ ఉంటేనే వెసులుబాటు ఉంటుంది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా నిర్వహించిన గ్రామసభల వల్ల పెద్దగా ప్రయోజనం చేకూరలేదనే అభిప్రాయం రైతుల నుంచి వ్యక్తమయ్యింది. ఏడాది కాలంగా ప్రభుత్వం ఆక్వా చెరువులకు అందిస్తున్న రాయితీపై రెండు నెలలకోసారి కోత విధిస్తూ రైతులను ముప్పుతిప్పలు పెడుతోందని పలువురు రైతులు వాపోతున్నారు. గతేడాది అక్టోబరు, నవంబరు నెలల్లో అప్పుడా చట్టం పేరుతో, ఆ తరువాత జోన్, నాన్ ఆక్వాజోన్ పేరుతో మరో నెలపాటు చెరువులకు ఇస్తున్న విద్యుత్తు రాయితీ తొలగించి బిల్లు వసూలు చేశారు. రాయితీ కోల్పోయిన రైతులు తమ ధ్రువీకరణ పత్రాలతో విద్యుత్తుశాఖ అధికారుల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు.

# అడుగేస్తే.. ఆక్రమణే



పిఠాపురం, సామర్లకోట: పురపాలక సంఘాల్లోని ప్రభుత్వ స్థలాలపై కొందరు అక్రమార్కులు కన్నేసి పాగా వేస్తున్నారు. పెద్దల సహకారంతో దర్జాగా కబ్జా చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించేందుకు అనువైన స్థలాలను పురపాలక అధికారులు గుర్తించి సంబంధిత శాఖకు బదలాయిస్తారు. అలాంటి స్థలాలు, చెరువు గట్లను అక్రమార్కులు ఆక్రమిస్తున్నారు. అందులో శాశ్వత భవనాలు నిర్మిస్తున్నారు. వీటికి అనుమతి లేకపోయినా అధికారులు పట్టించుకోవడం లేదు. అదే గూడు లేని పేదలు ప్రభుత్వ స్థలంలో చిన్న పాక వేసుకుంటే అధికారులు వెంటనే పీకిపారేస్తారు. పట్టణాల్లో పెరుగుతున్న భూ ఆక్రమణలు, అధికారుల తీరుపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోం ది. సామర్లకోట పట్టణంలో పురపాలక సంఘ ఖాళీ స్థలాలు, బహిరంగ మరుగుదొడ్ల స్థలాన్ని, చెరువు గట్లను ఆక్రమించి భవనాలు నిర్మించారు. ఈ పట్టణ నడిబొడ్డున ఉన్న నీలమ్మ చెరువు నీటిని పూర్వం తాగునీటికి వినియోగించేవారు. ఈ చెరువు గట్టుపై నడక దారి, పచ్చదనంతో ఉద్యానంగా అభివృద్ధికి రూ.లక్షల్లో నిధులు వెచ్చించినా, ఆ దిశగా ప్రగతికి నోచుకోలేదు. అక్రమార్కుల చర్యలతో రోజరోజుకు చెరువు గర్భం మూసుకుపోతోంది. గట్టు ఆక్రమణకు గురవుతోంది. ఇక్కడ గట్టు చుట్టూ లయన్స్‌క్లబ్, వివేకానంద, సొసైటీ, పాఠశాల భవనాలు నిర్మించారు. స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద రైతు భవనం, కల్యాణ మండపం నిర్మించారు. పెద్దాపురం పాత బస్టాండు సమీపంలోని చెరువు ఆక్రమణకు గురైంది. దీని పక్కన ఉంటున్న వ్యక్తి తన స్థలంతో పాటు చెరువును ఆనుకుని ఉన్న సుమారు వెయ్యి గజాల స్థలాన్ని ఆక్రమించి చుట్టూ ప్రహరీ నిర్మించాడు. దీనిపై స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేదు. పట్టణంలో ఆర్అండ్‌బీ రహదారి పక్కన చాలా చోట్ల ప్రభుత్వ స్థలాలు కబ్జాకు గురయ్యాయి. పిఠాపురం పట్టణంలో రోడ్ల పక్కన ప్రభుత్వ స్థలాలు ఆక్రమార్కుల గుప్పెట్లోకి వెళ్తున్నాయి. రెండేళ్ల క్రితం పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు ఆక్రమణలు పూర్తి స్థాయిలో తొలగించారు. మార్కెట్ సెంటర్ నుంచి జగ్గయ్య చెరువు వరకూ దుకాణాలు, ఇళ్లు కూల్చేశారు. ఈ పట్టణ నడిబొడ్డున ఉన్న నీలమ్మ చెరువు నీటిని పూర్వం తాగునీటికి వినియోగించేవారు. ఈ చెరువు గట్టుపై నడక దారి, పచ్చదనంతో ఉద్యానంగా అభివృద్ధికి రూ.లక్షల్లో నిధులు వెచ్చించినా, ఆ దిశగా ప్రగతికి నోచుకోలేదు. అక్రమార్కుల చర్యలతో రోజరోజుకు చెరువు గర్భం మూసుకుపోతోంది. గట్టు ఆక్రమణకు గురవుతోంది. ఇక్కడ గట్టు చుట్టూ లయన్స్‌క్లబ్, వివేకానందమళ్లీ ఏడాదిలో ఆక్రమణలు పెరిగిపోయాయి. జగ్గయ్యచెరువులోని బీఎంఆర్ ప్రభుత్వ బాలికల పాఠశాల పక్కన గతంలో దుకాణాలు తొలగించగా.. ప్రజాప్రతినిధుల అండతో కిరాణా, కూరగాయలు, అల్పాహార దుకాణాలు వెలిశాయి. రథాలపేట సెంటర్, ఆర్టీసీ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాల్లోనూ దుకాణాలు ఏర్పాటు చేసి, అద్దెకు ఇచ్చేశారు. జాతీయ రహదారి వెంబడి ప్రభుత్వ స్థలాల్లోనూ దుకాణాలు వెలిశాయి.

## ఉద్యోగ.. ఉపాధ్యాయ సంఘాల అణచివేతకు కుట్ర'



కాకినాడ:ఉద్యోగ, ఉపాధ్యాయులకు 12వ పీఆర్‌సీ అమలు చేయాలని ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షుడు లంకలపల్లి సాయి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. స్థానిక రామారావుపేట ఎస్టీయూ భవన్‌లోకాకినాడ జిల్లా సంఘ సమావేశం జిల్లా అధ్యక్షుడు కూసుమంచి కాశీ విశ్వనాథ్ అధ్యక్ష తన నిర్వహించారు. సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుండా అణచివేత ధోరణిలో వ్యవహరిస్తోందని ఆరోపించారు. ఈ పద్ధతి మార్చుకోకపోతే ఉద్యోగుల నుంచి తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. రాష్ట్రంలోని 13 లక్షల మంది ఉపాధ్యాయ, ఉద్యోగులకు వేతన సవరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిమ్మన్న మాట్లాడుతూ.. సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సీసీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు మాట్లాడుతూ ప్రభుత్వ వేధింపుల వల్ల సకాలంలో జీతాలు రాకపోయినా అడగలేని స్థితిలో ఉద్యోగులున్నారన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని సీఎం జగన్ నెరవేర్చకపోతే రానున్న ఎన్నికల్లో తమ సత్తా చూపుతామన్నారు. ఆ సంఘ ప్రతినిధులు దొరబాబు, మోర్త శ్రీనివాస్, ఎస్‌వీ నాయుడు, కేవీ శేఖర్, డి.వెంకట్రావు, ఎస్‌ఎస్‌ఎస్ వెంకటేశ్వర్లు, ఎస్.సత్యనారాయణ, రామకృష్ణ, డానియేల్‌బాబు, జేకే శేఖర్, కృష్ణంరాజు, సంపత్, కిరణ్మయి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

## 120 చీని చెట్లు నరికివేత



పుట్లూరు : పెద్దపప్పూరు మండలం పరిధిలోని రెడ్డిపల్లి గ్రామానికి చెందిన భాస్కర్ అనే రైతుకు చెందిన 120 చీని చెట్లను గుర్తు తెలియని వ్యక్తులు నరికి వేశారు. బాధిత కుటుంబ సభ్యులు వివరాల మేరకు దాదాపు సంవత్సరం రెండు నెలల వయసున్న చీని చెట్లను ఉదయం 8:15 నిమిషాల సమయంలో తోటలో ఎరువు వేసేందుకు కూలీలతో పాటు వెళ్లిన చూడగా నరికి వేసిన చీని చెట్లను చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఎంతో కష్టపడి అప్పులు చేసి చీని చెట్లను సాగు చేసుకుంటుండగా గుర్తుతెలను వ్యక్తులు నరికేసిన చీని చెట్లను చూసి రైతు లబోదిబో అన్నారు. ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు నరికి వేయడంతో రైతు భాస్కర్ కు సుమారు 30 నుంచి 45 వేల దాకా నష్టం వచ్చినట్లు రైతు వాపోయాడు శనివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు 120 చీని చెట్లను నరికి వేసినట్లు రైతు భాస్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామాలలో సమస్యలు వచ్చినప్పుడు పోలీసులు వెంటనే అప్రమత్తమైతే ఇలా జరిగేవి కాదని నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లనే చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు పోలీసులు స్పందించకపోవడం వలన ఇంతటి ఘతు కానికి పాల్పడినారని సమాచారం. ఇప్పటికైనా వెంటనే పోలీసులు స్పందించి చెట్లు నరికిన వారిని గుర్తించి వారికి శిక్షించాలని రైతు భాస్కర్ కోరుకొనుచున్నాడు.

## జిపిఎస్ విధానాన్ని ప్రతిఘటిద్దాం

గుంతకల్లు రాష్ట్ర ప్రభుత్వం మొండిగా అనుసరించాలని చూస్తున్న జిపిఎస్ విధానాన్ని సమిష్టిగా ప్రతి ఘటిద్దామని యూటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రామప్పచౌదరి పిలుపునిచ్చారు. స్థానిక సరోజినీనాయుడు పురపాలక బాలికల ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ పట్టణ అధ్యక్షుడు రాజకుమార్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతం లో ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలన్నారు. అలా కాకుండా జిపిఎస్ విధానాన్ని అమలు చేయాలని చూస్తే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేయడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సంఘటితం కావాలన్నారు. ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని ధర్మస్థలిలో సంకల్ప దీక్ష సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం ఈ సభను అడ్డుకునేందుకు పోలీసులతో అరెస్టులు చేయించడం బాధాకరమన్నారు. అక్రమ అరెస్టులను ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా ప్రతినెలా 1న జీతాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం గుంతకల్లు పట్టణ శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలుగా రాజ్‌కుమార్, శంకరయ్య, గౌరవాధ్యక్షులుగా మల్లికార్జున, కోశాధికారిగా యల్లన్న, ఉపాధ్యక్షులుగా విశాలాక్షి, రఫీని ఎన్నుకున్నారు. సంఘటితం కావాలన్నారు. ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ కృష్ణా జిల్లా గన్నవరం సమీపంలోని ధర్మస్థలిలో సంకల్ప దీక్ష సభను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం ఈ సభను అడ్డుకునేందుకు పోలీసులతో అరెస్టులు చేయించడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ కోశాధికారి రాఘవేంద్ర, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పోలవరం ముంపుపై మరోసారి అధ్యయనం

భద్రాచలం, : పోలవరం బ్యాక్ వాటర్‌తో కిన్నెరసాని, ముర్రేడువాగుల ప్రవాహానికి అడ్డంకులు ఏర్పడి ఆ నదుల నీరు వెనక్కి పోటేస్తుందని, తద్వారా తెలంగాణలోని పలు ప్రాంతాలు మునిగిపోతాయన్న రాష్ట్ర ఆందోళనలపై కేంద్ర జలశక్తి శాఖ స్పందించింది. పోలవరం నిర్మాణంతో కిన్నెరసాని, ముర్రేడువాగుల వాగులపై పడే ప్రభావం గురించి తెలంగాణను సంప్రందించి ముంపునకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి డిమార్కెషన్ చేయాలని ఏపీని ఆదేశించింది. ఈ మేరకు పోలవరం ప్రాజెక్టు చీఫ్ ఇంజనీర్‌కు కేంద్రజలశక్తి శాఖ లేఖ రాసింది. పోలవరం బ్యాక్ వాటర్‌పై సంయుక్త సర్వేకు అంగీకరించబోమని ఇంతకాలం చెబుతూ వస్తున్న ఏపీకి కేంద్ర జలశక్తి శాఖ తాజా నిర్ణయం షాక్ ఇచ్చిన్నట్లయింది. 13వ తేదీన పోలవరం బ్యాక్ వాటర్ ముంపుపై తెలంగాణ, ఒడిశా, ఛత్తీస్‌గఢ్ సహ పలు రాష్ట్రాలతో కేంద్ర జలశక్తిశాఖ సమావేశం కానున్న నేప?థ్యంలో ఈ లేఖ ఎంతో ప్రాధన్యతను సంతరించుకుంది. పోలవరం బ్యాక్ వాటర్‌తో కిన్నెరసాని, ముర్రేడువాగుల ఫరిదిలో 891ఎకరాలు ముంపునకు గురవుతాయని తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేస్తోంది. కిన్నెరసాని, ముర్రేడువాగులతో పాటు గోదావరిలో కలిసే మొత్తం 35ఉపనదుల ప్రవాహంపై పోలవరం బ్యాక్ వాటర్ ప్రభావం ఏ మేరకు ఉంటుందో సర్వే చేసి, డిమార్కెషన్ చేయాలని తెలంగాణ గత కొన్ని ఏళ్లుగా పట్టుబడుతోంది. 2022 నవంబర్ 10న పోలవరం ముంపుపై భద్రాద్రి ఏజెన్సీలోని ప్రాంతాల్లో ఇరు రాష్ట్రాల నీటి పారుదల శాఖ అధికారులు ముంపుపై ప్రాథమిక సర్వే చేసిన విషయం తెలిసిందే. పోలవరం బ్యాక్‌వాటర్ ప్రభావంపై క్షత్రస్థాయి అధ్యయనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం కోరిన నేప?థ్యంలో పోలవరం ప్రాజెక్టు ఆథారిటీ(పీటీఏ) ఇరు రాష్ట్రాలకు చెందిన నీటి పారుదలశాఖ అధికారులు సర్వే నిర్వహించారు. ఇది ప్రాథమిక సర్వే మాత్రమేనని, మలివిడత మరో సర్వే ఉంటుందని నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే బ్యాక్ వాటర్ కారణంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోని గ్రామాలతో పాటు ఛత్తీస్‌గఢ్, ఒడిశా రాష్ట్రాలకు చెందిన సరిహద్దుల్లోని



గోదావరి నదీ పరివాహక గ్రామాలు ముంపునకు గురి కానున్నాయి. అయితే ఈ ముంపు ప్రభావం ఎంత మేరకు ఉంటుంది? క్షేత్రస్థాయిలో వాస్తవ పరిస్థితి ఏమిటి? ఎంత మంది నిర్వాసితులు కానున్నారు ?, ముఖ్యంగా భద్రాద్రి రామాలయానికి ఎంతమేరకు ముంపు పొంచి ఉంది, పరివాహక ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు, చారిత్రక కట్టడాల పరిస్థితి ఏమిటి వంటి ప్రశ్నలకు నేటి వరకు పూర్తిస్థాయిలో సమాధానం లేదు. వాస్తవానికి పోలవరం బ్యాక్ వాటర్ కారణంగా రామాలయంతో పాటు నదీ పరివాహక ప్రాంతంలో ఉన్న పరిశ్రమలు, చారిత్రక నిర్మాణాలకు భారీగా ముంపు ప్రమాదం పొంచి ఉందని ఇప్పటికే సాగునీటిరంగ నిపుణులు వాపోతున్నారు. ఈ నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ముంపు ప్రభావం ఎంత మేరకు ఉంటుందనే విషయమై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయాలనే డిమాండ్ వినిపిస్తూనే ఉంది. ఈ క్రమంలో గతంలో బీజేపీ నేత పొంగులేటి సుధాకర్‌రెడ్డి జాతీయ హరిత ట్రిబ్యునల్(ఎన్‌జీటీ)లో గతంలో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటీషన్‌పై విచారించిన ఎన్‌జీటీ ముంపు ప్రభావంపై అధ్యయనానికి కమిటీ ఏర్పాటు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో ముంపునకు గురయ్యే ప్రాంతాల్లో ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని సుప్రీంకోర్టు గతంలో ఆదేశించింది. ఒడిశా, తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లోని ముంపు ప్రాంతాల్లో ఇందుకోసం స్వతంత్ర సంస్థతో అభిప్రాయ సేకరణ చేయాలని ధర్మాసనం సూచించింది. 2018 చివర్లో సుప్రీంకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.

# 'జలకళ'పై రైతుల్లో తీవ్ర అసంతృప్తి

ఏలూరు:ప్రభుత్వం తెచ్చిన 'వైఎస్ఆర్ జలకళ' పథకం రైతులకు ఏమాత్రం అక్కరకు రాని దుస్థితి నెలకొంది. ఈ పథకం అమలు అత్యంత పేలవంగా ఉందంటూ రైతుల నుంచి తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. కాంట్రాక్టర్లు వ్యవహరిస్తున్న తీరుతో బోర్లు వేసుకు నేందుకు సైతం చాలాచోట్ల రైతులు ముందుకు రాని పరిస్థితి ఏర్ప డింది. 2020 సెప్టెంబర్ 28న వైఎస్ఆర్ జలకళ పథకానికి ప్రభు త్వం శ్రీకారం చుట్టింది. జిల్లాలో మొత్తం 3,705 బోర్లు వేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. గడిచిన రెండున్నరేళ్లలో అధికారుల లెక్కల ప్రకారం చూస్తే 1,178 బోర్లు వేసినట్లు చూపిస్తున్నారు. లక్ష్యం మేరకు రెండువేలకుపైగా బోర్లు వేయాల్సి ఉన్నప్పటికీ ముందుకు సాగని పరిస్థితి ఏర్పడింది. ఇక వేసినట్లు లెక్కలు చూపు తున్న బోర్లలో సగానికి కూడా విద్యుద్దీకరణ జరగలేదని రైతులు చెబుతున్నారు. అంటే బోరు వేసినా రైతులకు ఏమాత్రం ప్రయో జనం చేకూరలేదని తేటతెల్లమవుతోంది. జలకళ పథకంలో ఉన్న లోపాలే దీనికి కారణంగా రైతులు చెబుతున్నారు. రెండున్నర ఎకరా ల నుంచి ఐదెకరాలు వరకూ ఉన్న ప్రతి రైతూ జలకళలో బోరు వేసుకునేందుకు అర్హులే. బోరు కోసం దరఖాస్తు చేసుకుని నెలలు, ఏళ్లు గడుస్తున్నా వేసిన పరిస్థితి లేదని రైతులు చెప్పుకొ స్తున్నారు. జలకళ పర్యవేక్షణ సైతం అత్యంత దారుణంగా ఉందనే భావన రైతులకు వ్యక్తమవుతోంది. ఈ పథకంలో కాంట్రాక్టర్‌దే ఇష్టారాజ్యం అన్నట్లు సాగుతోంది. తొలుత విద్యుత్ కనెక్షన్ కూడా ప్రభుత్వమే ఇవ్వనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. తర్వాత విద్యుత్ కనెక్షన్ రైతులు వేయించుకోవాలని మాటమార్చింది. ఇది అత్యంత ఖర్చుతో కూడుకున్న పని కావడంతో రైతులు జంకుతున్నారు. 2022 ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి 2022 నవంబర్ 30వ తేదీ వరకూ జిల్లాలో 127 బోర్లు మంజూరైతే 57 బోర్లకు మాత్రమే డ్రిల్లింగ్ జరిగింది. దీనిలో విద్యుద్దీకరణ పూర్తయిన బోర్లు కేవలం ఆరు మాత్రమే. దీన్నిబట్టి జలకళ జిల్లాలో ఏవిధంగా ముందుకు సాగుతుందో చెప్పనక్కర్లేదు. బోరు వేయాలంటే కనీసంగా రూ.ఐదు లక్షలకుపైనే ఖర్చవుతున్నట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం మాత్రం రూ.రెండు లక్షలు మాత్రమే జలకళ పథకంలో అందిస్తోంది. ఈ నేపథ్యంలో ఉచిత బోరు అంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేకుండాపోయిందని రైతులు చెబుతున్నారు.



రైతులకు బోరు మంజూరైతే సంబంధిత కాంట్రాక్టర్ రైతులతో మాట్లాడి బోరు వేయాల్సి ఉంటుంది. అయితే చాలాచోట్ల ఆవిధంగా కాకుండా రైతులే అన్ని ఖర్చులూ పెట్టుకుని బోరు వేసుకోవాలని కాంట్రాక్టర్లు సూచిస్తున్నారు. బోరు వేసుకున్న తర్వాత తాము వచ్చి రిగ్గుతో ఫొటో తీసుకుంటామని, ప్రభుత్వం సొమ్ము వేసిన తర్వాత రైతుకు ఇస్తామని చెబుతున్నారు. దీనిలో అధికార పార్టీ నాయకుల జోక్యం విపరీతంగా ఉంటోందని రైతులు చెప్పుకొస్తున్నారు. బోరు వేయించుకునే రైతులు కనీసంగా రూ.50 వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు అనేక మండలాల్లోని రైతులు వాపోతున్నారు. సొంత సొమ్ము ఖర్చు పెట్టుకుని బోరు వేసుకునే స్థోమత ఉంటే జలకళ పథకంలో దరఖాస్తు చేసుకోవడం ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికే చాలాచోట్ల మంజూరైన బోర్లు కూడా వేయకుండా ఉండిపోయినట్లు రైతులు చెబుతున్నారు. జలకళ పథకంలో ఏదైనా సమస్య వస్తే గ్రామస్థాయిలో రైతులు ఏఅధికారిని కలవాలో కూడా తెలియని పరిస్థితి నెలకొంది. దీంతో కాంట్రాక్టర్, స్థానిక వైసిపి నాయకులు చెప్పిందే వేదం అన్నట్లు తయారైంది. ఇలా అనేక కారణాలు ఉండటంతో రైతులు బోర్లు వేసుకునేందుకు సైతం ముందుకు రావడం లేదని తెలుస్తోంది. జలకళ పథకంలో బోర్లు వేసుకునే విషయంలో ఎదురవుతున్న సమస్యలతో రైతులు బోరుమంటున్నారు. దీనిపై ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని జలకళ అమలులో సమస్యలపై కలెక్టరేట్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తే రైతులు ముందుకొచ్చే పరిస్థితి ఉంటుంది. లేకపోతే ప్రభుత్వం తలపెట్టిన ఈ కార్యక్రమం ఎండమావిగానే మిగిలిపోయే పరిస్థితి ఏర్పడనుంది.

# నాలుగు లైన్లుగా ఆదోని బైపాస్ రోడ్డు



ఆదోని:పట్టణ శివారులో 167వ జాతీయ రహదారికి అనుసంధానంగా ఆదోని – ఎమ్మిగనూరు రహదారి నుంచి ఆదోని – పత్తికొండ రహదారి మీదుగా ఆదోని – ఆలూరు రహదారి వరకు కొత్తగా నిర్మిస్తున్న బైపాస్ రోడ్డును 150 అడుగుల్లో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వై.సాయి ప్రసాద్ రెడ్డి తెలిపారు. ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధ్యక్షతన ఆర్అండ్‌బి శాఖ, ఎన్‌హెచ్ శాఖ అధికారులతో బైపాస్ రోడ్డు నిర్మాణంపై ఎమ్మెల్యే చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇప్పటికే చేపట్టిన రోడ్డు నిర్మాణాన్ని నాలుగు లైన్లుగా మార్పు చేసి 100 నుంచి 150 అడుగులకు విస్తరించేందుకు రెవెన్యూ, ఆర్అండ్‌బి అధికారులు చర్యలు చేపట్టారని తెలిపారు. ప్రస్తుతం బైపాస్ రోడ్డు నిర్మాణానికి 100 అడుగుల భూసేకరణ జరిగిందని చెప్పారు. దీనిని మరో 50 అడుగులు పెంచి 150 అడుగులతో నాలుగు లైన్ల బైపాస్ రోడ్డు నిర్మాణం చేపడుతామన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని నాలుగు లైన్ల రోడ్డుగా బైపాస్ రోడ్డు నిర్మించాలని జాతీయ రహదారుల మండలి డైరెక్టర్ సూచించారని, ఈ మేరకు చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ఇప్పటికే మార్క్ వేసిన 100 అడుగుల రోడ్డు పనులు చేపట్టాలని, రెండో విడతగా మిగిలిన రోడ్డు విస్తరణకు భూసేకరణ చేసేందుకు చర్చించుకుందామని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ సూచించారని వివరించారు.

# ఉపాధి' సోషల్ ఆడిట్‌లో రూ.66వేల రికవరీకి ఆదేశం

నందవరం :మండలంలో ఉపాధి హామీ చట్టంలో రూ.కోట్లలో పనులు జరిగితే రూ.66 వేలు రికవరీ చూపించి చేతులు దులుపుకున్నట్లు విమర్శలు వస్తున్నాయి. ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో ఉపాధి హామీ ప్రజా వేదిక సమావేశం నిర్వహిం చారు. ఉపాధి హామీ అడిషనల్ పీడీ సలీం బాష హాజరయ్యారు. మండలంలో ఉపాధి హామీ చట్టం కింద 2021 ఏప్రిల్ నుంచి 2022 మార్చి 31 వరకు 14 పంచాయతీల్లో రూ.1.59 కోట్ల ఉపాధి పనులు జరిగాయి. గ్రామాల్లో ఉపాధి పనుల్లో రికవరీ మాత్రం రూ.66,874 రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. రికవరీకి ఆదేశించిన పంచాయతీల్లో అత్యధికంగా నాగలదిన్నె రూ.43,032, అత్యల్పంగా కనకవీడు రూ.310, సోమలగూడూరు రూ.3750, గురజాల రూ.1500, ఇబ్రహీంపురం రూ.1074, మిట్టా సోమాపురం రూ.4874, నందవరం రూ.709, నది కైరవాడి రూ.1625, పొనకలదిన్నె రూ.7500 చొప్పున రికవరీ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అలాగే కొన్ని పనుల్లో రీప్లేస్‌మెంట్ కింద రూ.1,66,803 తిరిగి చెల్లించాలని ఆదేశాలు జారీ చేశారు. రూ.కోట్లలో పనులు జరిగితే రూ.వేలల్లో రికవరీ చూపించడంతో అక్కడికి వచ్చిన ప్రజలు అవాక్కయ్యారు. ఇలాగే సామాజిక తనిఖీలు జరిగితే ప్రభుత్వానికి సామాజిక తనిఖీ కోసం అయ్యే



ఖర్చు డబ్బులు కూడా రాని పరిస్థితి ఉంటుందని ప్రజలు విమర్శలు వ్యక్తం చేశారు. జిల్లా క్వాలిటీ కంట్రోల్ అధికారి సిద్ధ లింగమూర్తి, డిఆర్‌డిఒ ఎఒ షరీఫ్, ఎంపిడిఒ కృష్ణమూర్తి, ఏపీడీ అల్లిపీరా, క్వాలిటీ కంట్రోలర్ గోవర్ధన్, పిఆర్ ఎఇ జయన్న, జడ్‌పిటిసి నిఖిల్ చక్రవర్తి, ఎపిఒ మాలిక్ బాషా పాల్గొన్నారు. మిట్టా సోమాపురం ఫీల్డ్ అసిస్టెంట్ వీరస్వామి అవినీతికి పాల్పడుతున్నారని, వెంటనే తొలగించాలని మిట్టా సోమాపురం సర్పంచి లక్ష్మీదేవి తనయుడు, వైసిపి నాయకులు నరసింహులు కోరారు. సోషల్ ఆడిట్‌లో జిల్లా అడిషినల్ పీడీకి గ్రామస్తులతో కలిసి వినతిపత్రం అందజేశారు.

# గ్రీన్ కలర్ డ్రెస్లో అలరిస్తున్న ప్రణీత......!



తెలుగు సినిమాఇండస్ట్రీ లో ఎన్నో సంవత్సరాల పాటు మోస్ట్ క్రేజీ హీరోయిన్ గా కెరియర్ ను కొనసాగించిన ప్రనిత గురించి ప్రత్యేకంగా తెలుగు సినీ ప్రేమికులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు.

ఈనటి కొన్ని సంవత్సరాల క్రితం తెలుగు సినిమాఇండస్ట్రీ లో అద్భుతమైన క్రేజ్ ఉన్న నటిగా కెరియర్ ను కొనసాగించింది. అలాగే టాలీవుడ్ఇండస్ట్రీ లో స్టార్ హీరోలుగా కొనసాగిన ఎంతో మంది హీరోల సరసన హీరోయిన్ గా కూడా ప్రణీత నటించింది. అందులో భాగంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో

రూపొందిన అత్తారింటికి దారేది సినిమాలో ఈ ముద్దు గుమ్మ రెండవ హీరోయిన్ గా నటించింది. ఈ సినిమా అద్భుతమైన విజయాన్ని బాక్స్ ఆఫీస్ దగ్గర అందుకుంది. ఈ సినిమాతో ప్రణీత క్రేజ్ ఫుల్ గా పెరిగి పోయింది.

# రాశిఖన్నా గ్లామర్ ట్రీట్.. ఇలా ఊహించలేదు

టాలీవుడ్ మోస్ట్ బ్యూటిఫుల్ హీరోయిన్ లలో రాశిఖన్నా ఒకరు. ఊహలు గుసగుసలాడే చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఆమె చాలా కాలం టాలీవుడ్ ని ఏలింది. యంగ్ హీరోల అందరితో నటించి అలరించింది. ఆమె నటించిన చాలా సినిమాలు బ్లాక్ బస్టర్ అయ్యాయి. దీంతో ఆమె యూత్ లో మంచి క్రేజ్ కూడా ఉంది. ప్రస్తుతం బాలీవుడ్ లోనూ అదరగొడుతోంది.

రాశిఖన్నా సోషల్ మీడియాల చాలా చురుకుగా ఉంటుంది. ఎప్పటికప్పుడు తన గ్లామర్ ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఆమె షేర్ చేసే ఫోటోలకు విపరీతమైన క్రేజ్ ఉంది. యువత ఆమె ఫోటోలను విపరీతంగా ఇష్టపడుతూ ఉంటారు. తాజాగా ఆమె బ్లాక్ డ్రెస్ లో షేర్ చేసిన ఫోటోలు టూమచ్ హాట్ గా ఉన్నాయి. ఐడబ్ల్యూఎమ్ బజ్ అనే అవార్డ్స్ వేడుకలో రాశి ఖన్నా మెరిసింది. ఆ ఫోటోలను ఆమె షేర్ చేసింది. ఆ డ్రెస్ లో ఆమె టైట్ ఫిట్ బ్లాక్ కలర్ డ్రెస్ ధరించింది. ముందర అందాలు స్పష్టంగా కనిపించేలా అలాగే థైస్ షో కూడా చేసింది. ఇప్పటి వరకు లేనంత హాట్ గా ఆమె కనిపించడం విశేషం. క్లీవేజ్ అందాలతో రాశి రెచ్చిపోయింది. ఆమె అందానికి అందరూ ఫిదా అయిపోతున్నారు.

హాట్ అంటూ కామెంట్స్ పెడుతున్నారు. ఇంత హాట్ ఎప్పుడూ చూడలేదంటూ కామెంట్స్ చేస్తున్నారు. ఏది ఏమైనా ఈ ఫోటోలను చూసి ఫ్యాన్స్ ఎంజాయ్ చేస్తున్నారు. కాగా టాలీవుడ్ లో రాశి ఖన్నా చివరిగా థాంక్యూ మూవీలో నటించింది. నాగ చైతన్య జంటగా చేసిన ఈ సినిమా పెద్దగా ఆకట్టుకోలేదు. డిజాస్టర్ గా మారింది. తర్వాత ఆమెకు మళ్లీ తెలుగులో ఛాన్స్ రాలేదు. కాగా షాహిద కపూర్ తో కలిసి ఆమె ఓ వెబ్ సిరీస్ లో నటించగా అది బాగా ఆకట్టుకుంది.

ప్రస్తుతం ఆమె చేతిలో తమిళ సినిమాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఆ మూవీ క్లిక్ అయితే ఆమెకు మరిన్ని అవకశాలు వచ్చే అవకాశం ఉంటుంది.



# రెండవ సినిమా మొదలు పెట్టిన దర్శకుడు వేణు..



అత్యంత ఆదరణ పొందిన జబర్దస్త్ కామెడీ షో ద్వారా తనకుంటూ మంచి గుర్తింపును సంపాదించారు.ఆ తర్వాత తను దర్శకత్వం వహించిన మొదటి సినిమా బలగం సినిమా తో తెలుగు ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాడు.

సైలెంట్ గా వచ్చిన బలగం సినిమా బ్లాక్‌బస్టర్ విజయం సాధించిన విషయం మనందరికి తెలిసిందే. మొదటి సినిమాతోనే డైరెక్టర్ గా మంచి విజయం సాధించాడు వేణు.. అతని రెండో చిత్రం ఎప్పుడు వస్తుందా అని తెలుగు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలో నే వేణు అదిరిపోయే అప్‌డేట్ ను ఇచ్చారని తెలుస్తుంది.

# మురిసిపోతున్న మెగా, కామినేని కుటుంబాలు



రామ్ చరణ్, ఉపాసన తల్లిదండ్రులు అయ్యారు. జూబ్లీహిల్స్ అపోలో ఆసుపత్రిలో మంగళవారం తెల్లవారుజామున ఉపాసన పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చారు.

తల్లీబిడ్డా ఆరోగ్యంగా ఉన్నట్టు ఆసుపత్రి ఓ ప్రకటన విడుదల చేసింది.దీంతో మెగా కుటుంబం, కామినేని కుటుంబంలో ఆనందం మిన్నంటింది. మెగా ప్రిన్సెస్ పుట్టిందంటూ మెగా ఫ్యామిలీ ఓ ప్రకటన విడుదల చేసింది. ఇరు కుటుంబ సభ్యులు నేటి ఉదయం 7 గంటలకు ఆసుపత్రికి వెళ్లి రామ్ చరణ్–ఉపాసన దంపతులకు శుభాకాంక్షలు తెలపనున్నారు. 2012లో రామ్‌చరణ్ ఉపాసనల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఈ జంట తల్లిదండ్రులుగా ప్రమోషన్ పొందబోతున్నట్టు మెగా, కామినేని కుటుంబాలు గతేడాది నవంబర్ 12న వెల్లడించాయి. కొన్ని రోజుల క్రితమే ఉపాసన సీమంతం ఘనంగా నిర్వహించారు.

పెళ్లయిన నాటి నుంచీ అత్తమామలతోనే ఉంటున్న రామ్‌చరణ్, ఉపాసన తాము గత కొంత కాలంగా విడిగా ఉంటున్నామని ఇటీవల ప్రకటించారు. బిడ్డ పుట్టాక మళ్లీ అత్తమామలతోనే ఉంటామని తెలిపారు. రామ్ చరణ్–ఉపాసనల బిడ్డ కోసం కీరవాణి తనయుడు కాలభైరవ ప్రత్యేక బాణీ రూపొందించారు. ఈ స్పెషల్ ట్యూన్ ను కాలభైరవ...

రామ్ చరణ్, ఉపాసనలకు కానుకగా పంపించారు. ఊహించని గిఫ్ట్ తో చరణ్, ఉపాసన ముగ్ధులయ్యారు. బిడ్డకు స్వాగతం పలకబోతున్న ఆనందంలో ఉన్న తమకు ఈ మ్యూజికల్ గిఫ్ట్ మరింత ఆనందం కలిగించిందంటూ కాలభైరవకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఈ ట్యూన్ సంతోషం కలిగిస్తుందని భావిస్తున్నట్టు పేర్కొన్నారు.

Printed And Published By V.Narsingam, On Behalf Of Ch.V. Prabhakar Rao And Printed At Sri Sharadha Offset Printers. H.No.9-14/8/3, Buggaram Village And Mandal, Buggaram Gramapanchayath- 505454, Jagtial District, Telangana State.. Published At 6-6-206,Padma Nagar, Jagtial - 505327, Jagtial District, Telangana State.
Editor : Ch V. Prabhakar Rao, Rni T.C. Teltel 2021/81092 Phone : 9391533339 Email: Prajamantalu@Gmail.Com